భారత్‌లో పెరుగుతున్న కరోనా కేసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: కరోనా వైరస్ తీవ్రత భారత్‌లో రోజురోజుకు పెరుగుతోంది. దేశంలో మంగళవారం మధ్యాహ్నం వరకు కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 18601కు చేరిందని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. సోమవారం ఒక్కరోజే 705 మంది కరోనా బాధితులు కోలుకున్నారని ఇప్పటి వరకు మొత్తం 3252 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. దీంత దేశంలో కరోనా నుంచి కోలుకున్న వారి శాతం 17.48కు పెరిగిందన్నారు.

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 22-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 231 | పేజీలు:4 | వెల: రూ.1/-

లాక్‌డౌన్ నిబంధనలు మరింత కఠనంగా అమలు

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ పొడిగింపు, పాస్‌ల దుర్వినియోగం కారణంగా మంగళవారం నుంచి ప్రకటించిన మేరకు లాక్‌డౌన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ తెలిపారు. ప్రతి చెక్‌పోస్టు దగ్గర వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. లాక్‌డౌన్ కఠినంగా అమలైతేనే కరోనా కట్టడి సాధ్యమవుతుందన్నారు. . పోలీసులు ఇచ్చిన పాస్‌లను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. వ్యక్తిగత అవసరాల కోసం

రోడ్లపైకి వస్తున్న వాహనదారుల అడ్డగింత కేసులు నమోద చేసిన పోలీసులు

పాస్‌లను వాడుతున్నట్లు సమాచారం వచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనం సీజ్ చేసి పాస్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు లాక్‌డౌన్‌ను మరింత కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు. డీజీపీ మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలో పోలీసుల వాహనాల తనిఖీలు మరింత ముమ్మరం చేశారు.

నిబంధనలు అతిక్రమించి అనవసరంగా రోడ్లపైకి వచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. రవీంద్రభారతి కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేసి చలాన్లు విధించడంతోపాటు పలు వాహనాలను సీజ్ చేశారు. ఫుడ్ డిస్ట్రిబ్యూషన్‌కోసం ఇచ్చిన పాసులు పెట్టుకొని రోడ్లపై తిరుగుతున్న వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో నగరంలో లాక్‌డౌన్ అమల్లో ఉన్నప్పటికీ ప్రజలు ఏదో ఒక కారణంతో యథేచ్ఛగా రోడ్లపైకి వస్తూ.. పోలీసులకు తలనొప్పిగా మారుతున్నారు. అయినప్పటికీ పోలీసులు చాలా మందికి హితబోధ చేసి వెనక్కు పంపుతున్నారు. ఇకపై సరైన కారణాలు లేకుండా అనవసరంగా రోడ్లపైకి వచ్చే వాహనదారుల విషయంలో కఠినంగా వ్యవహరించనున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులకు శానిటైజర్లు అందించిన శ్రీకాంత్

లాక్‌డౌన్‌ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసులు నిద్రాహారాలు మాని తమ వృత్తిని నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ప్రాణాలకి తెగించి మరీ మనల్ని కాపాడుతున్న పోలీసులని రక్షించుకునే భాగంలో కొందరు వారికి మాస్క్‌లు, శానిటైజర్స్ అందిస్తున్నారు. తాజాగా హీరో శ్రీకాంత్ బంజారా హిల్స్ పోలీసులకి మాస్క్‌లు, శానిటైజర్స్ అందించారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా హీరో శ్రీకాంత్ అతని బృందం కొద్ది రోజులుగా పోలీసులకి మరియు సాధారణ ప్రజలకి ఉచిత భోజనం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజు పోలీసులకి మాస్క్‌లతో పాటు శానిటైజర్స్‌ని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలని కొనియాడారు శ్రీకాంత్.

కరోనా ప్రోత్సాహక జీతాలపై జీవో విడుదల

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం ప్రత్యేక ప్రోత్సాహకంపై ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైద్య శాఖలోని ఉద్యోగులందరికీ మూల వేతనంలో 10 శాతం ప్రోత్సాహకం, పోలీసు శాఖలోని అందరికి 10శాతం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, జలమండలి సిబ్బందికి రూ.7,500 ప్రోత్సాహకం, ఇతర పురపాలక సంఘాల పారిశుద్ధ్య కార్మికులకు రూ.5 వేల ప్రోత్సాహకం, పంచాయతీ ల్లోని పారిశు

పారశాలల ఫీజులను నియంత్కరిస్తూ జీవో 46 విడుదల

ధ్య, ఇతర కార్మికులకు రూ.5000 ప్రోత్సహకం ఇస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సిఎం కెసిఆర్ గతంలోనే ప్రకటన చేశారు. కరోనాపై పోరులో వారు చేస్తున్న కృషికి అభినందనగా ఈ మొత్తాన్ని సిఎం ప్రకటించారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలోని పారశాలలు ఫీజులు పెంచవద్దని ప్రభుత్వం జీవో నెం.46 విడుదల చేసింది. నెలవారి ట్యూషన్ ఫీజు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. జీవో 46ను ఉల్లంఘిస్తే పారశాల గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా అన్ని పారశాలలకు, ప్రైవేటు బడులకు జీవో వర్తిస్తుందని పేర్కొంది. కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న వేల ఫీజులు పెంచకపోవడం సామాన్యులకు కాస్తా ఉపసమనం కలుగనుంది.

20 రోజుల్లో టిమ్స్ ఆస్పత్రి ప్రారంభం అద్భుతం: మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ గచ్చిబౌలిలోని 13 అంతస్తుల భవనంలో 1500 పడకలతో ఏర్పాటు చేసిన టిమ్స్(తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రి ప్రారంభంకావడంపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కరోనా వైరస్ క్రమంగా విస్తరిస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించి ముందుజాగ్రత్త చర్యగా గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆస్పత్రిగా మార్చింది.

కేవలం 20రోజుల వ్యవధిలో స్పోర్ట్స్ టవర్‌ను 1500 పడకలతో అధు నాతన హాస్పిటల్‌గా తీర్చిదిద్దడంలో అహర్ని శలు కృషి చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌తో పాటు ఆయన టీమ్‌ను కేటీఆర్ అభినందించారు. ప్రస్తుతానికైతే హాస్పిటల్‌ను కోవిడ్-19 బాధితులకు చికిత్స అందిచేందుకు వినియోగిస్తామని కేటీఆర్ చెప్పారు. కరోనా మహమ్మారి కేసులు రాష్ట్రంలో తగ్గుముఖం పట్టిన తర్వాత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చి వైద్యసేవలు, పరిశోధనలు నిర్వహిస్తామని వెల్లడించారు.

పాక్ మరో ఉగ్రవాద దుశ్చర్య

న్యూయార్క్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): 2008 ముంబై దాడి ఘటనకు ప్రధాన సూత్రధారి, లష్కరే కమాండర్ జకీవుర్ రెహ్మాన్ లఖ్వీ సహా 1800 మంది ఉగ్రవాదుల పేర్లను పాకిస్తాన్ తన నిఘా జాబితా నుంచి తొలగించింది. అంతర్జాతీయ మనీల్యాండరింగ్ వ్యవహారాల గుట్టుమట్లను తేల్చే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) తదుపరి

ఉగ్రవాద జాబితాల నుంచి 1800 మంది పేర్ల తొలగింపు

మదింపునకు ముందు పాక్ ఈ చర్యకు పాల్పడిందని వెల్లడైంది. పాకిస్తాన్ నేషనల్ కౌంటర్ టెర్రరిజం అథారిటీ (నాక్టా) నిర్వహించే ఈ నిషేధిత జాబితా ఉగ్రవాద అనుమానితులతో వ్యాపార లావాదేవీలు చేయకుండా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్థలను నిలువరిస్తుంది.

2018లో ఉగ్ర జాబితాలో 7600 పేర్లుండగా, గత 18 నెలల్లో ఈ సంఖ్య 3800కు తగ్గిందని అమెరికాకు చెందిన రెగ్యులేటరీ టెక్నాలజీ కంపెనీ కాసిలమ్ ఏఐ నిగ్గుతేల్చింది. మార్చి నుంచి 1800 పేర్లను ఈ జాబితా నుంచి తొలగించారని సదరు కంపెనీ తెలిపింది. ఉగ్ర సంస్థలు, వ్యక్తులపై ఆర్థిక నియంత్రణలు, ఆంక్షల అమలు కోసం పారిస్‌కు చెందిన ఎఫ్ఏటీఎఫ్‌తో పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఉగ్రవాద ÷నాన్సింగ్ నివారణ చర్యలు మరియు ఆర్థిక ఆంక్షలకు సంబంధించి పాకిస్తాన్ చర్యలపై ఎఫ్ఏటీఎఫ్ పెదవివిరుస్తోంది. పాకిస్తాన్ 27 అంశాలపై చర్య చేపట్టాల్సి ఉండగా 14 అంశాలనే పరిష్కరించిందని ఫిబ్రవరిలో ఎఫ్ఏటీఎఫ్ గుర్తించింది. మిగిలిన చర్యలపై వివిధ స్థాయిలలో పురోగతి సాధించిందని ఎఫ్ఏటీఎఫ్ గమనించింది.

మూడునెలలపాటు విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలి

సిఎం కెసిఆర్‌ను కోరుతూ పొన్నం బహిరంగ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో ఇంటికే పరిమితం అయిన పేదలను ఆదుకునేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వారి విద్యుత్ బిల్లులను కూడా మాఫీ చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. సామాన్య, పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు మరింత ఎక్కువ య్యాయని పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన నగదు సహాయం పలు చోట్ల అమలుకు నోచుకోవడం లేదని లేఖలో పొన్నం వెల్లడించారు. తక్షణమే 3నెలల పాటు విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చాలామంది తెల్ల రేషన్ కార్డు లబ్ది దారులకు ఏప్రిల్ మాసానికి సంబంధించి రూ.1500 జమ కాలేదన్నారు. పేదలు ఇప్పట్లో విద్యుత్ బిల్లులు కట్టే స్థితిలో లేరన్నారు. ఇంటి అద్దెలు వాయిదా వేయాలన్న ప్రభుత్వం బిల్లులను కూడా మాఫీ చేయాలన్నారు. ఇకపోతే వర్షాకాలం ప్రారంభమయ్యేసరికి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు జరగక పోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు. అలాగే అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ "నందూరు రామమోహను"
నిందుగ ఉత్సవములు జదివి నిబ్బుగుండై
మెండైన పాత్ర కాళికి
దండిగ చేయించె "విశ్వదర్శనము" ధరిన్!!

(ఏప్రిల్ 22 నందూరు రామమోహన రావు జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి

ఘటనపై విచారణ జరిపించాలి: బాలల హక్కుల సంఘం

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చిన ఓ మహిళ బాబుకు జన్మనిచ్చిన తర్వాత అధిక రక్తస్రావంతో మృతి చెందింది. సరైన చికిత్స అందక వేరే ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రసవ సమయంలో వైద్యుల నిర్లక్ష్య, రక్తం ఎక్కించే సదుపాయాలు లేకపోవడంతో బాలింత మృతి చెందిందని ఆమె భర్త సతీష్ ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా ములుగుకు చెందిన లెక్చరర్ సముద్రాల సతీష్ భార్య విజయ (29) రెండో కాన్పు నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి హయత్ నగర్‌లో తన సోదరి వద్ద ఉంటోంది. ఆదివారం రాత్రి 1.30 గంటలకు నొప్పులు రావడంతో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. సోమవారం ఉదయం 4గంటల సమయంలో విజయ బాబుకు జన్మనిచ్చింది. కాగా విజయకు అధిక రక్తస్రావం అవుతుండడంతో 5గంటల సమయంలో ఆసుపత్రికి చెందిన అంబులెన్సులో నగరంలోని ప్రభుత్వ జజ్జీఖానా ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ విజయ చికిత్స పొందుతు మృతిచెందింది. విజయ మృతితో రెండేళ్ల మొదటి కుమారుడు, అప్పుడే పుట్టిన బాబు తల్లి లేని పిల్లలు అయ్యారు.

విజయకు నార్మల్ డెలివరీ అయ్యింది. కాగా ఆమె జ్వరం, జాండీస్‌తో బాధ పడుతోంది. డెలివరీ అనంతరం అధిక రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స కోసం జజ్జిఖానా ఆసుపత్రికి పంపించాం. అక్కడ చికిత్స పొందుతు విజయ మృతి చెందింది. ఇందులో వైద్యుల నిర్లక్ష్యం ఏమి లేదని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్ హరిప్రియ తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో రక్తం ఎక్కించే సదుపాయం లేకపోవడం శోచనీయం అని బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు అన్నారు. ప్రసవం సమయంలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే విజయ చనిపోయింది. ఆమె ఇద్దరు పిల్లలు తల్లిని కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

ధాన్యం కొనుగోళ్ల వద్ద సామాజిక దూరం పాటించాలి

కూపన్లు తీసుకున్న వారే ముందు రావాలి

అన్నదాతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఇంద్ర

నిర్మల్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు గుమికూడి రావొద్దని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం చెన్నూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యాంనాయక్, ఎస్పీ శశిధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పంట కోయగానే ఆరబెట్టి తేమలేకుండా తీసుకుని వచ్చిన తరువాతనే టోకెన్ తీసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు సౌకర్యంగా ఉండాలని, సమాజిక దూరం పాటించేలా చూడాలని ప్రతి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంతరకు మండలానికి రెండు లేదా మూడు కొనుగోలు కేంద్రాలు ఉండేవి. ఇప్పుడు ప్రతి మండలానికి 15 కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వానికి సహకరించి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకని మద్దతు ధర పొందాలని కోరారు. నిర్మల్ జిల్లాలో రైతులు పండించిన మక్కలకు రూ.400కోట్లు, ధాన్యానికి రూ.450 కోట్లను ప్రభు త్వం మంజూరు చేయనుందని ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. జిల్లావ్యాప్తంగా 80వేల ఎకరాల్లో మక్క, లక్ష ఎకరాల్లో వరి సాగైనట్లు తెలిపారు. జిల్లాలో ఐకేపీ, డీసీఎంఎస్, పీఏసీఎస్‌ల ద్వారా 201 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా రూ.700కోట్లు, పంటపెట్టుబడి కింద రైతులకు రూ.1200 కోట్లు, రైతుబీమా కోసం రూ.1300 కోట్లను ఏటా ప్రభుత్వం ఖర్చుచేస్తుందన్నారు.

నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం చెన్నూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

కరోనా కాటుకు పోలీస్ మృతి

డ్యూటీలో ఉండగా పాజిటివ్ రాక చికిత్స పొందుతూ మృతి

భోపాల్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌తో పోలీసు ఇన్‌స్పెక్టర్ మృతి చెందాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్ ఉజ్జయినిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఉజ్జయినిలోని నీల్‌గంగా పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్.. కంటైన్‌మెంట్ జోన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఇన్‌స్పెక్టర్‌కు ఆ జోన్‌లోని ఓ వ్యక్తి నుంచి కరోనా సోకింది. దీంతో పది రోజుల క్రితం పోలీసు ఆఫీసర్‌ను ఓ ప్రయివేటు ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డుకు తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నప్పటికీ.. వైద్యానికి అతను స్పందించడం కష్టంగా మారింది. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున పోలీసు ఇన్‌స్పెక్టర్ కన్నుమూశాడు. ఇన్‌స్పెక్టర్ మృతి పట్ల మధ్యప్రదేశ్ డీజీపీ వివేక్ జోహ్రితో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఉజ్జయినిలో ఇప్పటి వరకు కరోనా పాజిటివ్ కేసులు 27 నమోదు అయ్యాయి. ఏడుగురు మరణించారు. కరోనా నుంచి ఐదుగురు కోలుకున్నారు. ఉజ్జయినిలో మొత్తం 14 కంటైన్‌మెంట్ జోన్లను ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి భవన్‌లో కరోనా కలకలం

అప్రమత్తమైన అధికారులు.. క్వారెంటైన్‌కు 100 మంది

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): రాష్ట్రపతి భవన్‌లో కరోనా కేసు నమోదైనట్లు సమాచారం రావడంతో ఇప్పుడు కలకలం రేగింది. అక్కడ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల్లో సోమవారం ఒకరికి కరోనా పాజిటివ్‌గా తేలినట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు రాష్ట్రపతి భవన్‌లో పనిచేస్తున్న సుమారు వంద మందిని క్వారంటైన్ చేశారని సమాచారం. రాష్ట్రపతి భవన్ గేట్ నంబర్ 70 వద్ద నిపనిన్తున్న 125 మంది సిబ్బంది కుటుంబాలను కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సూచనల ప్రకారం స్వీయ నిర్బంధంలోకి పంపినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, భారత్‌లో మహారాష్ట్ర తర్వాత దిల్లీలోనే అత్యధిక కరోనా కేసులు నమోదవుతున్నాయి. మంగళవారం ఉదయానికి దేశ రాజధానిలో పాజిటివ్ కేసుల సంఖ్య 2,081కి పెరిగింది. గత 24 గంటల్లో 47 కొత్త కేసులు నమోదవ్వగా ఇద్దరు మృతిచెందారు. అలాగే దేశవ్యాప్తంగా 18,601 కేసులు నమోదు కాగా 590 మంది మృతిచెందారు.

ఢిల్లీలో మీడియా ప్రతినిధులకు కరోనా టెస్ట్ చేయిస్తామన్న కేజ్రీ

జర్నలిస్టులకు కరోనా అంటడంపై కవిత ఆందోళన

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలోని మీడియా ప్రతినిధులకు కరోనా పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేజీవ్రాల్ నిర్ణయించారు. ముంబైలో 53 మంది జర్నలిస్టులకు కరోనా పాజిటివ్ రావడంతో ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. మీడియా పర్సన్స్ అందరికీ ఒకేసారి కరోనా పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని ట్విటర్‌లో కోరడంతో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ముంబైలో 171 మంది మీడియా ప్రతినిధుల నమూనాలు తీసుకున్నారు. ఇదిలావుంటే నిజామాబాద్ మాజీ ఎంపీ కే కవిత జర్నలిస్టు సోదరులు జాగత్రగా ఉండాలని సూచించారు. ముంబయిలో జర్నలిస్టులకు కరోనా సోకిందన్న వార్తలు విని కలత చెందాను అని మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ట్వీట్ చేశారు. జర్నలిస్టులకు కరోనా సోకడం దురదృష్టకరమన్నారు. మీడియా మిత్రులు కరోనా నియంత్రణలో ముందుండి పోరాటం చేస్తున్నారు. వార్తలు సేకరించే సమయంలో తమను, తమ కుటుంబాలను జాగ్రత్తగా చూసుకోవాలంటూ కవిత అభ్యర్థిస్తూ ట్వీట్ చేశారు.

మధ్యప్రదేశ్‌లో చౌహాన్ మంత్రివర్గ విస్తరణ

కరోనా నేపత్యంలో మంత్రులకు బాధ్యతలు

భోపాల్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా మంత్రివర్గంలో చేరిన వారిలో బీజేపీ ఎమ్మెల్యేలు నరోత్తమ్ మిశ్రా, కమల్ పటేల్, మీనా సింగ్, తులసీ సావంత్, గోవింద్‌సింగ్ రాజ్‌పుత్ ఉన్నారు. మధ్యప్రదేశ్ గవర్నర్ వారి చేత ప్రమాణం చేయించారు. ఓ వైపు కరోనా వైరస్ రెచ్చిపోతుండగానే.. ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ కేబినెట్ విస్తరణ చేపట్టారు. ఇందులో మాధవరావు సింధియా అనుచరులకే పెద్దపీట వేశారు. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్ లో కరోనా వైరస్ ప్రభావం రోజురోజుకూ పెరుగుతోంది. మార్చిలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శివరాజ్‌సింగ్ చౌహాన్.. అప్పటినుంచి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేదు. మంత్రివర్గం లేకపోవడంతో రాష్ట్రంలో కరోనా వైరస్ కట్టడికి ముఖ్యమంత్రి సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. అదే సమయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులందరూ కరోనా బారినపడ్డారు. దీంతో రాష్ట్రంలో పరిస్థితి మొత్తంగా అదుపులేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. సుమారు 35మంది భోపాల్ గ్యాస్ బాధితులకు చికిత్స అందించే ఆస్పత్రిని కరోనా పేషెంట్లకు కేటాయించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కరోనా కట్టడికి కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి మంత్రి ముఖ్యమంత్రి మంత్రివర్గం ఏర్పాటు చేసుకోక తప్పలేదు.

జర్నలిస్టులకు మంత్రి హరీశ్‌రావు మాస్క్‌ల పంపిణీ

సిద్దిపేట,,ఏప్రిల్21: ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరించే జర్నలిస్టులకు మంత్రి హరీశ్‌రావు మాస్కులు పంపిణీ చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా యోగా అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ, రెడ్‌క్రాస్ సిద్దిపేట ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మాస్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీశ్‌రావు హాజరై మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలందరూ మాస్కులు ధరించి కరోనాను ఎదుర్కోవాలన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత కంటే ముందు జాగ్రత్త మేలన్నారు. యోగా సొసైటీలు ఈ విపత్కర పరిస్థితిలో ఆన్‌లైన్‌లో యోగా తరగుతులను నిర్వహించడంతో పాటు విభిన్న వర్గాల శ్రేయస్సుకు పాటుపడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ కమిటీ సభ్యులు కే. అంజయ్య, జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కే. రంగాచారి, జర్నలిస్టు సంఘ నేతలు ఆకుల సాందురంగం, రఘు, మజ్జులతో పాటు మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్దిపేట జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి, యోగ శిక్షకులు తోట సతీష్, రెడ్‌క్రాస్ సభ్యులు డాక్టర్. అరవింద్, లింగమూర్తి, రాము, సభ్యులు డాక్టర్ కాశీనాథ్, బొజ్జ అశోక్, విక్రమ్‌రెడ్డి, శివకుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సేవలు మరువలేనివి:మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, ఏప్రిల్21: కరోనా కట్టడిలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.

వనపర్తి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...నిస్వార్థంతో మీడియా ప్రజలను జాగృతం చేస్తుంది.

నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖపాత్ర పోషిస్తున్నారు. వార్తల సేకరణలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చయవద్దు. కరోనా వైరస్ ప్రాణాంతకం...

అది దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక దూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు

. బయటకు వచ్చేటప్పుడు మాస్కులు తప్పక ధరించాలని కోరారు.

ప్రతిరోజు ఆనందం మనదే!!

నేటినిజం
బుధవారం 22-4-2020

మనసు, బుద్ధి, వీటిని అంతఃకరణ ద్విపాత్రం అని అంటారు. మనసు వలన సంకల్పం, బుద్ధివలన నిర్ణయించే శక్తి, వీటికి విరుద్ధమయిన అహంకారం వలన ఆత్మశక్తి కలుగుతాయి. బంధానికి గానీ , మోక్షానికి కానీ, మనసే ప్రధానం. మనసు ఒక మాయతో కూడుకున్న ఒక రూపం. మనిషికి కలిగే ఆనందం, దుఃఖం మనసును బట్టే కలుగుతాయి. మనసు ఆహ్లాదంగా ఉంటే చాలు ఎప్పటికప్పుడు జగత్తు అపుడే విచ్చిన గులాబీలా మనోహరంగా కనబడుతోంది. సాధారణంగా వీచేగాలి, చల్లని కొండగాలిలా హాయిగా శరీరాన్ని తాకుతుంది. నిప్పులు చెరిగే వేసవిలో ఆశ్రయించిన శీతల విడుదుల్లా అననుకూల పరిస్థితులు కూడా మనసుకు హాయినిస్తాయి. సమాజం చేసే హేళన, క్రూర పరిహాసము నవనీతమై ఎదను తాకుతుంది. ఆకలి గొన్నవాడికి పచ్చడి మెతుకుల నుంచే తృప్తి లభించినట్లు ఆనందక్షణంలో సామాన్యజీవనం మధురంగా భాసిల్లుతోంది. ఒక్కోసారి నిర్వేదంగా ఉన్నపుడు అన్ని అనుకూలతల్లోనూ ప్రతికూలత కనిపిస్తుంది. మధురభాషణంలోనూ వ్యంగ్యం గోచరిస్తుంది. పరిహాసానికి ఆడిమాట తూటాలా గుండెను తాకుతుంది. వసంతకోకిల గానం విసుగును కలిగిస్తుంది. మధుర సంగీత బాణీలు తలనొప్పిని తెస్తాయి. కొద్దిపాటి కష్టం కూడా భరింపరానిదవుతుంది. ఎవరైతే మనోవైఖరులను మార్పు చేసుకోగలరో, వారు ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూల పరిస్థితుల్లా మార్చుకోగలుగుతారు.

ఒక ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త సుఖాన్ని ఆనందించినట్లే కష్టాన్ని కూడా భరించే శక్తి మనసుకు ఉంటుంది. ఆ మనసు సాధనతోనూ, వైరాగ్య నిగ్రహంతోనూ పుష్టిగా చేసుకున్న సాధకుడే నిజమయిన బలశాలి. అదే గీతాచార్యుడు ప్రవచించిన సమస్థితి. మనసు కోరిన ప్రతీది కావాలనుకోవడం కాకుండా ఏది పరిమితమో గ్రహించి పొందడాన్నే మనో నిగ్రహం అంటారు. మనసును జయిస్తే సమస్త ప్రపంచాన్నే గెలిచినట్లే అంటారు ఒక సుప్రసిద్ధ తత్వవేత్త. ఈ జగత్తులో కష్టం సుఖం అన్నీ మనకు మనం ఏర్పరుచుకున్నవే! అందుకు సాధన అవసరం. పాడగా పాడగా పాలగాడు. రాయగా రాయగా రాతగాడు అన్నట్లు మనసుకు మనం ఏది అలవాటు చేస్తే అక్కడే కుదురుకుంటుంది. మనకు ప్రసాంతతను అందిస్తుంది. అపుడు మనకు ఏమి కావాలో అనేది అర్థమవుతుంది. తద్వారా మనం ఆశించిన విలియాలన్నీ మన సొంతమవుతాయి. మనసు శక్తివంతమయితే ఓడించేవారుండరు. కాంతివిహీనమయితే మాత్రం ఓటమి మన చుట్టమే అవుతుంది అనేది నిజం. జ్ఞానాన్ని స్వీకరించేందుకు మనసు అనుకూలంగా ఉన్నపుడు మానవుడు సాధించలేనిది ఏమీ ఉండదు. బలహీనమయిన మనసు అపజయాలకు, ఆత్మన్యూనతకు దారితీస్తుంది. సామాన్యుల జీవితాలు చాలా వరకు ఇదే దారిలో ఉండగా మహనీయుల జీవితాలు అంతటి పేరు ప్రఖ్యాతులను పొందడానికి కారణం కేవలం మనసు వారి ఆధీనంలో ఉండటమే అని తెలుసుకుని తదనుగుణంగా మనం నడుచుకుంటే ప్రతిరోజు ఆనందం మనదే!!

మహింద్రా సంస్థకు అమెరికా ప్రశంసలు

వాషింగ్టన్, ఏప్రిల్21: కరోనా నియంత్రణకు సహాయం అందిస్తున్న మహీంద్రా కంపెనీపై అమెరికా ప్రశంసలు గుప్పించింది. కరోనా పై పోరులో తనవంతు సాయం చేస్తున్న కంపెనీ ప్రతినిధులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందించింది. స్టేట్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ మైక్ పాంపియా ట్విట్టర్ వేదికగా మహీంద్రా గ్రూప్ ను అభినందించారు. ఇలాంటి క్లిష్టసమయంలో లైఫ్ సేవింగ్ ఎక్విప్ మెంట్ రెడీ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మాస్క్ లు, శానిటైజర్లు, వెంటిలేటర్లు ఇతర ఎక్విప్ మెంట్ కొరత లేకుండా ఉండేందుకు మహీంద్రా సంస్థ వాటిని తయారు చేస్తుంది. అటు అమెరికాలోని ప్లాంట్లలోనూ ఫేస్ మాస్క్ లు, షీల్డ్ తయారు చేస్తోంది. ఈ విషయాన్ని అక్కడి లోకల్ మీడియా ద్వారా గుర్తించిన మైక్ పాంపియా మహీంద్రా సంస్థ సేవలను అభినందించారు.

ఫ్రాన్స్‌లో 20వేలు దాటిన కరోనా మరణాల సంఖ్య

ప్యారిస్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): ఫ్రాన్స్‌లో కరోనా మరణాల సంఖ్య వేగంగా పెరుగుతున్నది. మంగళవారం ఒక్కరోజే 547 మంది కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఫ్రాన్స్‌లో నమోదైన మొత్తం కరోనా మరణాల సంఖ్య 20 వేల మార్కు దాటి 20,265కు చేరింది. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న మొదటి ఐదు దేశాల్లో ఫ్రాన్స్ కూడా ఒకటిగా ఉంది. ఇక కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య కూడా ఫ్రాన్స్‌లో భారీగానే ఉన్నది. దాదాపు లక్షా 55 వేల మంది కరోనా బాధితులు ఫ్రాన్స్‌లో ఉన్నారని ఆ దేశానికి వైద్య ఆరోగ్య విభాగం ప్రకటించింది. కాగా, మొత్తం కేసుల్లో 37,409 మంది వైరస్ బారి నుంచి కోలుకుని డిశ్చార్జి అయ్యారు. మరో 97,709 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

ఐపిఎల్ రద్దయితే 5వేల కోట్లు నష్టం

-ఆందోళనలో క్రీడాసంఘాలు

ముంబై,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనా ఎఫెక్ట్ అన్ని రంగాలపై పడింది. ముఖ్యంగా క్రీడా టోర్నీలు కూడా కొన్ని వాయిదా పడగా, మరికొన్ని రద్దయ్యాయి. దీని వల్ల కీడా సంఘాలు, లీగులు, జట్లు ఆర్థికంగా చాలా నష్టపోయాయి. ఈ క్రమంలోనే ఐపీఎల్‌పైనా కరోనా ఎఫెక్ట్ పడింది. ఇప్పటికే ఈ టోర్నీని నిరవధికంగా వాయిదా వేయగా..రాబోయే రోజుల్లోకూడా జరగడం కష్టంగానే ఉన్నది. ఒకవేళ టోర్నీ రద్దయితే బీసీసీఐ, ఫ్రాంఛైజీలకు రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా. బీసీసీఐతో పాటు ఐపీఎల్ జట్లకు కూడా కరోనా మహమ్మారికి వర్తించే బీమా లేకపోవడమే ఇందుకు కారణం. బీసీసీఐ సంప్రదించే సమయానికే ఇన్సూరెన్స్ కంపెనీ తమ కవరేజీ క్లాజ్ నుంచి కరోనా మహమ్మారిని తొలగించిందని చెప్పింది. ఇది ఐపీఎల్ జట్లకు సంబంధించి ఇన్సూరెన్స్ డీల్స్ చూస్తుంది. బీమా సంస్థలు నిబంధనలు మార్చివేయడంతో కరోనా కారణంగా టోర్నీ రద్దైతే బీమా సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. కరోనా మహమ్మారి కారణంగా టోర్నమెంట్ రద్దయితే ఇన్సూరెన్స్ కింద డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండా బీమా కంపెనీలు నిబంధనలు మార్చాయి. బీసీసీఐలా కాకుండా కొన్ని టోర్నీల నిర్వాహకులు మాత్రం ముందు చూపుతో వ్యవహరించారు. వింబుల్డన్ వంటి టోర్నీల నిర్వాహకులు మాత్రం సరైన ఎ÷-లాన్‌తో వ్యవహరించారు. మహమ్మారుల కారణంగా టోర్నీలు రద్దు అయినా బీమా వర్తించేలా ఇన్సూరెన్స్ చేయించారు. ఫలితంగా ఆయా టోర్నీల నిర్వాహకులు సేఫ్ అయ్యారు.

కరోనా మృతులతో వ్యాధి సంక్రమించదు

కర్నూలు కరోనా సలహా కమిటీ సభ్యులు డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాధితో మృతి చెందిన వారి నుంచి వైరస్ వ్యాపించదని, అలా మృతి చెందిన వారికి గౌరవంగా అంత్యక్రియలు చేయడానికి ప్రజలు సహకరించాలని కర్నూలు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, కోవిడ్ సలహా కమిటీ సభ్యులు, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సి. ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కరోనాతో మృతి చెందిన వారి అంత్యక్రియలను శ్మశానవాటికకు దగ్గరగా ఉన్న స్థానికులు అడ్డుకుంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. కోవిడ్ కారణంగా ఒక రోగి మృతి చెందిన తర్వాత హైపోక్లోరైడ్‌తో వైరస్ చనిపోయేటట్లు చేసి..ఒక సంచిలో మూసివేస్తారని తెలిపారు. ఆ తర్వాతే మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్తారని పేర్కొన్నారు.

వందరూపాయలకే ఐదురకాల పళ్లు

డోర్ డెలివరీ ద్వారా పంపిణీకి శ్రీకారం

కాకినాడలో ప్రారంభించిన మంత్రి కన్నబాబు

కాకినాడ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): వందరూపాయలకే ఐదురకాల పళ్లను అందించే పథకానికి ఎపి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీనిని కిట్ల రూపంలో డోర్‌డెలివరీ చేయనున్నారు. ఉద్యానవన శాఖ, మెప్మా ద్వారా పండ్లను కిట్ల రూపంలో ప్రజలకు చౌకగా అందిస్తామని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. కాకినాడలో మంగళవారం రూ. 100లకే అయిదు రకాల పండ్లను డోర్ డెలివరి సదుపాయాన్ని మంత్రి కన్నబాబు, ఎంపీ వంగా గీత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యానవన రైతులకు మేలు జరిగేలా.. వినియోగదారులకు చౌకగా పండ్లు అందించేలా కిట్ల రూపంలో డోర్ డెలివరీ చేస్తున్నామని తెలిపారు. ముందుగా రాజమండ్రి, కాకినాడ, అమలాపురంలో వీటిని ప్రారంభించి త్వరలోనే అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. మామిడి పండ్ల సీజన్ మొదలైన నేపథ్యంలో మామిడి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖ నుంచి ఇతర రాష్ట్రాలకు140 టన్నులు, తిరుపతి నుంచి 1.2 టన్నుల మామిడి పండ్లను విదేశాలకు ఎగుమతి చేశామని తెలిపారు. కరోనా వంటి ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటు న్నారని ఎంపీ వంగా గీత అన్నారు. ధరలు పెరగకుండా వినియోగదారులను ఆదుకుంటున్నారని తెలిపారు. రూ. 100లకే అయిదు రకాల పండ్లు సదుపాయాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

చైనాను ప్రపంచమంతా నిలదీయాల్సిందే !

హైదరాబాద్, ఏప్రిల్ 21:చైనా నమ్మదగిన దేశం కాదని ప్రపంచానికి ఇప్పుడిప్పుడే తెలిసి వస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయడానికి అది ఎంతకైనా తెగిస్తుందని కరోనా వ్యాప్తితో రుజువయ్యింది. వూహాన్‌లో కరోనాను సృష్టించిన చైనా ఇప్పుడు ప్రపంచ దేశాలకు జవాబుదారీ కాక తప్పదు. ఇప్పటికే అమెరికా తదితర దేవాలు కరోనా నిజాలు వెల్లడించాలని నిగ్గదీస్తున్నాయి. తాజాగా జర్మన్ కూడా నిజాలు వెల్లడించాలని డియమాండ్ చేస్తోంది. కరోనాపై నిజాలు చెప్పి నిజాయితీ చాటుకోవాలని జర్మనీ ఛాన్స్‌లర్ కూడా గట్టిగానే కోరారు. ప్రపంచ ఆర్థిక మూలాలను దెబ్బతీసి, ప్రపంచాన్ని ఆర్థికంగా దెబ్బతీసి మారణహోమానికి కారణమైన చైనాను ఓ రకమైన ఉగ్రవాదానికి ఒడిగట్టిన దేశంగానే చూడాలి. పాక్ తదితర దేశాలు ఉగ్రవాదులను తయారు చేస్తే చైనా బయోవార్‌తో మరో రకమైన ఉగ్రవాదానికి తెగించిందని చెప్పడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. చైనా చరిత్రను చూస్తే గతంలో భారత్‌పై దురాక్రమణ ద్వారా వేల ఎకరాల భారత్ భూభాగాలను కబళించుకుంది. అలాగే ఇప్పటికీ అరుణాచల్ ప్రదేశ్ నాదే అంటూ కయ్యమాడుతోంది. ఆక్రమిత కాశ్మీర్‌లో కాలు పెట్టి అక్కడ రోడ్డు నిర్మాణాలతో భారత్‌కు పక్కలో బల్లెంలా వ్యవహరిస్తోంది. టిబెట్ ఆక్రమణ ప్రపంచానికి తెలియంది కాదు. పారిపోయి వచ్చిన బౌద్ధగురువు దలైలామాను దేశద్రోహిగా పట్టుకునే ప్రయత్నాలు వీడలేదు. టిబెట్‌లో మారణకాండ ప్రపంచదేశాలకు తెలియంది కాదు. చైనాలో కమ్యూనిజం ఏర్పడ్డ తరవాత ఆ దేశం ఎంతగా బరితెగించిందో ప్రపంచానికి తెలియంది కాదు. టిబెట్టు దురాక్రమణ ప్రపంచ చరిత్రలో నిలిచిఏ తుంది. అలాగే హాంకాంగ్‌ను హస్తగతం చేసుకుంది. తియాన్మెన్ స్క్వేర్ ఊచకోత దాని రక్తదాహానికి పరాకాష్టగా చూడాలి. అక్కడ అణిచివేతే తప్ప ప్రజలకు స్వేచ్ఛ అన్నది అరణ్య రోదనే. అక్కడ ఇప్పుడు మానవహక్కుల ఉల్లంఘనలు నిత్యకృత్యం. ప్రశాంతంగా ఉన్న బౌద్ధ క్షేత్రం టిబెట్‌లో చిచ్చు పెట్టడంతోనే ఇవాళ దలైలామా పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా టిబెటన్లు నిరంతరంగా తమ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే ఉన్నారు. అక్కడ తిష్టవేసిన చైనా సైన్యం మానవ హక్కులను హరించి వేయడమే గాకుండా పౌరులు నిత్యం నరకం అనుభవించేలా చేస్తోంది. అంతర్జాతీయ సమాజం దీనిని గుర్తించి చైనాను నిలదీయాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. టిబెట్ స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు తెలపాలి. ఈ విషయంలో భారత్ కూడా గట్టిగానే తన వాదన వినిపించాలి. ఇకపోతే 1962 యుద్ధం గురించి పదేపదే భారత్‌ను హెచ్చిరిస్తున్న చైనా పాలకులు ఆనాడు భారత్ ఇంకా నిలదొక్కుకోక పోవడం వల్లనే నష్టం జరిగిందని గుర్తుంచుకోవాలి. విప్లవానికి కేంద్ర బిందువుగా ఉన్న మావోనే పెద్ద దురాక్రమణదారు అన్నది తెలియంది కాదు. ప్రపంచానికి తమ దేశ పరిస్థితులు తెలియకుండా చేస్తూ, అభివృద్ధిలో దూసుకుని పోతున్నామని డంబాచారాలకు ఒడిగడుతూ.. కేవలం అమెరికా మార్కెట్‌ను దెబ్బతీసి, దాని ఆర్థిక మూలాలను అంతమొందించే క్రమంలో కరోనా మహమ్మారిని ప్రపంచం మీదకు వదిలిన చైనా ఇప్పుడు తమాషా చూస్తోంది. అయితే తమదేశం వూహాన్ లా÷-యాబ్‌లను పరిశీలిస్తామని చెప్పడం ద్వారా అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటన ఓ రకంగా చైనాకు ఓ హెచ్చరికగా భావించాలి. వూహాన్ ల్యాబ్‌లోనే కరోనా పుట్టిందని ఫ్రాన్స్ నోబుల్ విన్నర్ కూడా ఆరోపించారు. ప్రాణాంతక కరోనా వైరస్ పుట్టుక, వ్యాప్తి తదితర అంశాల్లో పారదర్శకత ప్రదర్శించాలని జర్మనీ చాన్స్‌లర్ ఏంజెలా మెర్కెల్ చైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా మహమ్మారి వల్ల తలెత్తిన సంక్షోభం నుంచి గట్టెక్కే మార్గాలు అన్వేషించవచ్చని అభిప్రాయపడ్డారు. చైనాలోని వుహాన్ నగరంలో తొలిసారిగా బయటపడ్డ కరోనా వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 25 లక్షల మంది ఈ వైరస్ బారిన పడగా... లక్షా డెబ్బై వేల మరణాలు సంభవించాయి. అగ్రరాజ్యం అమెరికా సహా ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్, యూకే, ఇరాన్, జర్మనీ తదితర దేశాలు ఈ మహమ్మారి ధాటికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమవుతున్నాయి.

ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కరోనా వైరస్ వ్యాప్తిలో చైనా హస్తం ఉందని తేలితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపేందుకు ఓ నిపుణుల బృందాన్ని చైనాకు పంపేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు. తద్వారా వాస్తవాలేంటో తెలుసుకుంటామని వ్యాఖ్యానించారు. వైరస్ వ్యాప్తి విషయంలో చైనా ప్రపంచాన్ని హెచ్చరించడంలో విఫలమైందని అమెరికా సహా మరికొన్ని దేశాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అలాగే వైరస్ పుట్టుకపై ప్రపంచవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమ వుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఈ విషయంలో గట్టిగానే మాట్లాడుతున్నారు. చైనాలోకి వస్తామని చాలా కాలం క్రితమే మేం వారిని కోరాం. మమ్మల్ని వారు ఆహ్వానించనప్పటికీ.. మేం వెళ్లాలనే అనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలనుకుంటున్నాం. కరోనాతో అతలాకుతలమవుతున్న అమెరికా ఆ వైరస్ పుట్టుకపై సమగ్ర విచారణ చేపట్టడానికి సన్నద్ధమైంది. చైనా లోని వూహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచి ఈ వైరస్ ప్రమాదవశాత్తూ బయటకి వచ్చి ఉండడానికే అవకాశాలు ఉన్నాయంటూ అమెరికా మీడియా కథనాలు ప్రచురిస్తోంది. ఆ కథనాల్లో లేవనెత్తిన పలు సందేహాలకు సమాధానాలు రాబట్టడానికి సమగ్ర దర్యాప్తు చేపడతామని అధ్యక్షుడు ప్రకటించారు. ఫ్రాన్స్, జర్మన్ తదితర దేశాలు కూడా ఇవే అనుమానాలతో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు చైనాను నిలదీయడానికి ఇదే సమయం. ఇప్పటికైనా చైనాను కట్టడి చేస్తేనే భవిష్యత్‌లో ప్రపంచ దేశాలకు ముప్పు ఉండదు.

కష్టకాలంలోనూ సంక్షేమాన్ని వీడలేదు-మంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల ,ఏప్రిల్ 21: సీఎం కెసిఆర్, మంత్రులం, ప్రభుత్వం, అధికారులు, వైద్యులు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులమంతా కలిసి ప్రజల ప్రాణాలకు మా ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల ప్రాణాలు కాపాడుతాం. సమస్యలెన్ని వచ్చినా సంక్షేమాన్ని వీడం, ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధిని ఆపం. కష్టాలెన్ని వచ్చినా సరే, కరోనా వైరస్ ని కట్టడి చేస్తాం. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజలు చేయాల్సిందిల్లా... లాక్ డౌన్ ని ప్రజలు పకడ్బందీగా పాటించాలి. ప్రజలు పరసర్పరం సహకరించుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యులకు పిపి ఇ కిట్లను పంపిణీ చేసిన తర్వాత జనగామ జిల్లా కొడకండ్ల, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, వెలికట్ట లలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు అవగాహన కల్పించారు.కరోనా వైరస్ విస్తృతి ప్రపంచాన్ని వణికిస్తున్నది. అయినా అందరికంటే ముందే తన తెలివి, సాహసంతో సీఎం కేసీఆర్ లాక్ డౌన్ ని ప్రకటించారు. అవసరాన్ని బట్టి దాన్ని కొనసాగిస్తున్నారు. ఇంత కష్టకాలంలోనూ సంక్షేమాన్ని వీడలేదు. ప్రతి మనిషికి నెలనెలా 12కిలోల బియ్యం, రేషన్ కార్డుకు రూ.1500 ఇస్తున్నారు. వలస కూలీలను ఆదుకుంటున్నాం, పెన్షన్లు ఇస్తున్నారు. మరోవైపు అధికారులు, పోలీసులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు సైతం తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్నారు. కష్టాలెన్ని ఎదురైనా సరే, కరోనా వైరస్ ని కట్టడి చేసి తీరుతామని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు సంక్షోభ స్థాయికి చేరుకున్నా సరే, అటు అభివృద్ధిని కూడా వీడబోమని ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. మరోవైపు రైతులను ఆదుకోవడానికి తద్వారా భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా ఉండడానికి వీలుగా ప్రభుత్వమే ధాన్యం, మక్కలు, ఇతర పంటలను కొనుగోలు చేస్తున్నదన్నారు. ప్రజలు సీఎం కేసీఆర్ చెప్పినట్లు నడుచుకోవాలి. లాక్ డౌన్ ని పకడ్బందీగా పాటించాలి. ప్రజలు పరస్పరం సాయం చేసుకోవాలి. ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని చూడొద్దు. మీకు మీరే ఒకరినొకరు ఆదుకునే ఆప్తులు కావాలని కోరారు. ఒకవేళ రేపు కరోనా కట్టడి కాకపోతే, మరికొద్ది రోజులు లాక్ డౌన్ ని పొడిగించినా సహకరించేందుకు సంసిద్ధం కావాలని మంత్రి ఎర్రబెల్లి ప్రజలకు పిలుపునిచ్చారు.

చైనాపై పెరుగుతున్న ప్రపంచదేశాల ఒత్తిడి

కరోనాపై నిజాయితీ చాటాలన్న జర్మన్

తామంతా పారదర్శకంగానే ఉన్నామంటున్న చైనా

బెర్లిన్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనాతో అల్లాడుతున్న ప్రపంచ దేశాలు చైనాపై ఒత్తిడగి పెంచే దిశగా అడుగులు వేస్తున్నాయి. ప్రాణాంతక కరోనా వైరస్ పుట్టుక, వ్యాప్తి తదితర అంశాల్లో పారదర్శకత ప్రదర్శించాలని జర్మనీ చాన్స్‌లర్ ఏంజెలా మెర్కెల్ చైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా మహమ్మారి వల్ల తలెత్తిన సంక్షోభం నుంచి గట్టెక్కే మార్గాలు అన్వేషించవచ్చని అభిప్రాయపడ్డారు. చైనాలోని వుహాన్ నగరంలో తొలిసారిగా బయటపడ్డ కరోనా వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 25 లక్షల మంది ఈ వైరస్ బారిన పడగా... లక్షా డెబ్బై వేల మరణాలు సంభవించాయి. అగ్రరాజ్యం అమెరికా సహా ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్, యూకే, ఇరాన్, జర్మనీ తదితర దేశాలు ఈ మహమ్మారి ధాటికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విపత్కర పరిస్థితులకు డ్రాగన్ దేశమే కారణమంటూ ప్రపంచ దేశాలు దుమ్మెతిపోస్తున్నాయి. ఇక వుహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచి కరోనా లీకైందంటూ కథనాలు వెలువడుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడికి తమ శాస్త్రవేత్తల బృందాన్ని పంపిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో సోమవారం ఏంజెలా మెర్కెల్ మాట్లాడుతూ... వైరస్ పుట్టుక గురించి చైనా మరింత పారదర్శంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. వారు వెల్లడించే వివరాల ఆధారంగా కరోనా ఎదుర్కోవడం ఎలాగో ప్రపంచం తెలుసుకుంటుంది. కరోనా గురించి మరింత సమాచారం ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో అమెరికా విచారణను చైనా తిప్పికొట్టింది. ఇక ప్రపంచ దేశాల విమర్శలపై స్పందించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గెంగ్ షువాంగ్... వుహాన్ నగరంలో వైరస్ ఆనవాళ్లను గుర్తించిన నాటి నుంచి నేటి దాకా చైనా అన్ని విషయాలను పారదర్శకంగా వెల్లడిస్తూ.. అంతర్జాతీయ సమాజానికి విలువైన సమాచారం ఇస్తోందన్నారు. తాము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే కొంత మంది తమ దేశంపై దావా వేయాలనడం అర్థం లేని విషయమమని కొట్టిపారేశారు. గతంలో ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. కాగా కరోనా వైరస్‌ను సృష్టించి వ్యాప్తి చేసిందని ఆరోపిస్తూ చైనాపై 20 లక్షల కోట్ల డాలర్ల పరిహారం కోరుతూ వాషింగ్టన్‌కు చెందిన న్యాయవాది లారీ క్లేమన్ కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా జర్మనీ సైతం.. వైరస్ కారణంగా కలిగిన ఆర్థిక నష్టాన్ని పూడ్చేందుకు 130 బిలియన్ల బ్రిటీష్ పౌండ్లు చెల్లించాలంటూ ఇన్‌వాయిస్ పంపినట్లు ఆ దేశ పత్రిక బిల్డ్ ఓ కథనం వెలువరించింది.

చమురుధరల పతనంతో ఆందోళన

నిల్వ సామర్థ్యం పెరగడంతో వ్యాపారుల్లో భయం

వాషింగ్టన్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): అమెరికాలో చమురుధరలు మైనస్‌లోకి దిగజారాయి. ఇలాజరగటం చరిత్రలో మొట్టమొదటిసారి. దీంతో మాంద్యం పెరగగలదని భావిస్తున్నారు. చమురు ఉత్పత్తిదారులు తమ దగ్గర నుంచి సరకు తీసుకెళ్లటానికి కొనుగోలుదార్లకు డబ్బులు చెల్లిస్తున్నారు. ఎందుకంటే మే నెలలో తమ నిల్వ సామర్థ్యం దాటిపోతుందని వారు భయపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా లాక్‌డౌన్‌ల కారణంగా జనం ఇళ్లకే పరిమితమవటంతో చమురుకు డిమాండ్ పూర్తిగా అడుగంటింది. ఫలితంగా మిగులు సరఫరా లను నిల్వ చేయటానికి చమురు సంస్థలు ట్యాంకర్లను అద్దెకు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో అమెరికా చమురు ధరలు మైనస్‌లోకి మళ్లాయి. అమెరికా చమురుకు ప్రామాణికమైన వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు ధర.. బ్యారల్‌కు కనిష్టంగా మైనస్ 37.63 డాలర్లకు పడిపోయింది. ఇది ఎన్నడూ చూడని పతనం. మనం ఊహించలేనంత స్థాయిలో డిమాండ్ షాక్ ఉందని సీఎఫ్ఆర్ఏ రీసెర్చ్‌లో ఇంధన షేర్ల విశ్లేషకుడు స్టివార్ట్ గ్లిక్‌మన్ పేర్కొన్నారు. ధరలు తీవ్రంగా పతనమవటానికి ప్రపంచ చమురు మార్కెట్‌లో ఒక సాంకేతిక అంశం కూడా కారణం. చమురు వ్యాపారం.. దాని భవిష్యత్ ధరల ప్రకారం జరుగుతుంది. మే నెల ధరలకు మంగళవారం నాడు గడువు ముగుస్తుంది. వ్యాపారులు తాము కొనిపెట్టుకున్న చమురును డెలివరీ తీసుకుంటే.. నిల్వచేయటానికి చాలా ఖర్చయ్యే పరిస్థితి ఉంది. దీనిని తప్పించుకోవటానికి డెలివరీ తీసుకోకుండానే ఆ నిల్వలను వదిలించుకోవటానికి వారు ఆతృత చూపారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోరా?

కనీసం క్యాబినేట్‌లో కూడా చర్చించరా

వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలి: బండి

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): అకాల వర్షాలతో రైతులు నష్టపోతే క్యాబినెట్‌లో కనీసం రైతుల ప్రస్తావన తేలేదని, వారికి భరోసా ఇవ్వలేక పోయారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఆదివారం జరిగిన సీఎం క్యాబినెట్ పై రైతులకు ఎంతో ఆశ ఉండే...కానీ ఆశ నిరాశ అయిందని అన్నారు. పిడుగుపాటు తో రైతులు మృతి చెందారని, అకాల వర్షాలతో చాలా పంటలు నష్టపోతే సీఎం వారిని పరామర్శించలేదన్నారు. అకాలవర్షం కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం అఖిలపక్షం ఏర

మాల్దీవుల అధ్యక్షుడికి, ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీకి మధ్య టెలిఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ,ఏప్రిల్21: ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహిం మహ్మద్ సోలిహ్ తో ఈరోజు టెలిఫోన్‌లో మాట్లాడారు.

ఇరువురు నాయకులు తమ తమ దేశాలలో కోవిడ్ -19 మహమ్మారి ప్రస్తుత స్థితి గురించి తాజా సమాచారం తెలుసుకున్నారు.

సార్క్ దేశాల మధ్య అంగీకరించిన సమన్వయ పద్ధతులను చురుకుగా అమలు చేస్తుండడం పట్ల ఇరువురు నాయకులూ సంతృప్తి వ్యక్తం చేశారు..

ఇంతకుముందు మాల్దీవులకు భారత్ పంపిన వైద్య బృందం, ఇండియా మాల్దీవులకు బహుమతిగా ఇచ్చిన అత్యవసర మందులు , అక్కడ కరోనా వైరస్‌ను నియంత్రించడానికి ఉపయోగపడడం పట్ల ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

పర్యాటక రంగ ఆర్థికవ్యవస్థపై ఆధారపడిన మాల్దీవుల వంటి దేశానికి కరోనా నుంచి ఎదురైన ప్రత్యేక సవాలును గుర్తిస్తూ ప్రధానమంత్రి, కోవిడ్ -19 కారణంగా మాల్దీవులపై ఆరోగ్య , ఆర్థిక ప్రభావాన్ని తగ్గించేందుకు భారతదేశం తన మద్దతు కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు.

ప్రస్తుత ఆరోగ్య సంక్షోభానికి సంబంధించి తలెత్తిన పరిస్థితిపైన, ఇతర ద్వైపాక్షిక అంశాలపైన ఉభయదేశాల అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపేందుకు ఇరువురు నాయకులూ అంగీకరించారు.

కోవిడ్ -19 పై పోరాటంలో మేము సైతమంటూ ముందుకొచ్చిన బొగ్గు మరియు గనుల ప్రభుత్వ రంగ సంస్థలు :శ్రీ ప్రహ్లాద్ జోషి

హైదరాబాద్, ఏప్రిల్21: ఒడిషాలో తాజాగా రెండు కోవిడ్ -19 ఆసుపత్రులు ప్రారంభమయ్యాయి. వీటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒడిషా ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్, కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ , కేంద్ర బొగ్గు మరియు సహజవాయువు శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు. వీటికి కావలసిన నిధులను నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో), కోల్ ఇండియా సబ్సిడిరీ సంస్థ మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసిఎల్) అందజేయనున్నాయి. ఒడిషా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రులకు రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రులనుంచి సహకారం వుంటుంది.

కోవిడ్ -19పై పోరాటంలో భాగంగా బొగ్గు మరియు గనుల మంత్రిత్వశాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థలు చేయూతనివ్వడం గర్వకారణంగా వుందని కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. కోవిడ్-19 వ్యాధికి చికిత్సనందించే ఈ ఆసుపత్రులు ఒడిషా ప్రజల చాలా సహాయకరంగా వుంటాయని ఆయన అన్నారు. ఒడిషా రాష్ట్రం నవరంగపూర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆసుపత్రికి నాల్కో సాయం అందిస్తుంది. ఇది 200 పడక ఆసుపత్రి. ఇక అంగుల్ జిల్లా తాల్చేర్ వద్ద ఏర్పాటు చేసిన ఆసుపత్రికి ఎంసిఎల్ నిధులందిస్తుంది. ఇది 150 పడకల ఆసుపత్రి.

ఎంసిఎల్ తన మెడికల్ కాలేజీ దగ్గర వున్న సదుపాయాలను కూడా కోవిడ్ ఆసుపత్రికి అందిస్తోంది.

జిల్లా ఖనిజ నిధి దగ్గర మిగిలిపోయిన నిదుల్లో 30 శాతం దాకా కోవిడ్ -19 పై పోరాటానికి వినియోగించుకోవచ్చని ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ నిర్ణయం కారణంగా ఖనిజ సంపద అధికంగా వున్న ఒడిషాలాంటి రాష్ట్రాలు లబ్ధి పొందుతాయని బొగ్గు మరియు గనుల కేంద్ర మంత్రి అన్నారు.

అంతే కాదు నాల్కోకు చెందిన ఉద్యోగులు తమ ఒక రోజు జీతాన్ని అంటే రెండున్నర కోట్ల రూపాయల్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఇక ఎంసిఎల్... ఇప్పటికే ఒడిషా ప్రభుత్వం భువనేశ్వర్ లో ప్రారంభించిన కోవిడ్ -19 ఆసుపత్రికి నిధులందించింది. ఒడిషాలోని జార్సుగూడ జిల్లాలో 50 పడకల ఐసోలేషన్ కేంద్రాన్నికూడా ఎంసిఎల్ ప్రారంభించింది. సేవలందించడంలో సదా ముందు వుండే ఎంసిఎల్ పారిశుద్ధ్య పనుల్లో కూడా పాల్గొంటున్నది. మాస్కులను, శానిటైజర్లను తమ ఉద్యోగులతోపాటు చుట్టుపక్కల నివసించే ప్రజలకు కూడా అందించింది.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాల్కో కేంద్ర గనుల శాఖ కింద పని చేస్తోంది. ఎంసిఎల్ అనేది కేంద్ర బొగ్గు శాఖ కింద పని చేసే కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్)కు అనుబంధంగా పని చేస్తోంది. భారతదేశంలో 32 శాతం బాక్సైట్, 33 శాతం అల్యూమినా మరియు 12 శాతం అల్యూమినియం ఉత్పత్తి నాల్కో ద్వారా సాధ్యమవుతోంది. ఇక ఇండియాలో లభించే 80శాతం బొగ్గు ఉత్పత్తి సిఐఎల్ ద్వారా జరుగుతోంది.

వలసదారులపై అమెరికా కన్నెర

కరోనా నేపథ్యంలో దేశంలోకి వలసలకు చెక్
ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన ట్రంప్
భారతీయ వలసదారులకే ఎక్కువ నష్టమని సమాచారం

వాషింగ్టన్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): అగ్రరాజ్యం అమెరికాను కరోనా మహమ్మారి వణికిస్తోంది. అమెరికాలో కరోనా బాధితుల సంఖ్య 7 లక్షల 92 వేలు దాటింది. అమెరికాలో ఇప్పటి వరకు కరోనాతో 42,514 మంది మృతి చెందారు. అమెరికాలో ఒక్కరోజే 1939 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలోకి వలసలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కరోనా మహమ్మారి అగ్రరాజ్యం అమెరికాలో కొత్త ప్రాంతాలను కమ్మేస్తున్నది. న్యూయార్క్‌లో ఇంతకాలం గజగజలాడించిన ఈ వైరస్ తాజాగా మసాచుసెట్స్ రాష్ట్రాన్ని తాకింది. ఈ రాష్ట్రంలో ఒక్క వారంలోనే 2000 మంది మరణించారు. మరోవారం పాటు ఇక్కడ అత్యంత కఠిన పరిస్థితులు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. రోగుల సంఖ్య పెరుగుతుండటంతో హాస్పిటల్స్ పెంచుతున్నారు. వైద్యసిబ్బంది కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారు. బోస్టన్ ప్రాంతంలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ తెలిపారు. మసాచుసెట్స్‌లో అధికారులు అప్రమత్తంగా ఉన్నారని కరోనాపై ఫెడరల్ ప్రభుత్వ టాస్క్‌ఫోర్స్ సమన్వయకర్త డెబోరా బిర్క్స్ వెల్లడించారు. మొత్తంగా కరోనా దాడి నుంచి తప్పించుకునేందుకు, అదే విధంగా అమెరికా పౌరుల ఉద్యోగాలను కాపాడుకునేందుకు అమెరికాలోకి వలసలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేస్తున్నట్లు ట్రంప్ ట్వీట్ చేశారు. ఓ రకంగా ఇవన్నీ మన ప్రాణాల మీదకు వచ్చేవే. అమెరికాను నమ్ముకుని వేలాదిమంది బతుకుతున్నారు. కరోనా వ్యాప్తిపై తెలిసీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు తేలితే చైనాపై తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరిన్ని కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కరోనా గుట్టు విప్పేందుకు తమ దర్యాప్తు బృందాన్ని వుహాన్‌కు పంపాలనుకుంటున్నామని చెప్పారు. అదే క్రమంలో తమ దేశంలోకి వలసల్ని నిలువరించేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. కరోనా వైరస్ నేపథ్యంలో స్థానిక ఉద్యోగుల్ని కాపాడు కునేందుకు.. వలస దేశస్థులకు చెక్ పెట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. దీని కోసం అవసరమైతే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ కూడా జారీ చేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఫెడరల్ ప్రభుత్వానికి సంబంధించిన అధ్యక్షుడు ఇలాంటి ఆదేశాలు ఇస్తుంటారు. దీనికి ఉభయసభల ఆమోదం అవసరం లేదు. అమెరికా రాజ్యాంగంలోని ఆర్టికల్ -2 ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేయవచ్చు. ఒకవేళ ఆ ఆదేశాలపై ప్రజామోదం లేకుంటే, అప్పుడు దాన్ని న్యాయవ్యవస్థ సమీక్షిస్తుంది. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను నీరుగార్చేందుకు ఉభయసభలు(కాంగ్రెస్) కూడా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావచ్చు. కానీ ఆ చట్టాన్ని కూడా దేశాధ్యక్షుడు తన వీటో పవర్‌తో రద్దు చేసే వీలున్నది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా తన పదవీకాలంలో పలుమార్లు ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను వాడారు. కానీ ట్రంప్ మాత్రం అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే ఇలాంటి నాలుగు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానంలో తమ మార్క్‌ను చూపించుకునేందుకు సాధారణంగా అధ్యక్షులు ఇలాంటి ఆదేశాలు జారీ చేస్తుంటారు. మాజీ అధ్యక్షుడు ఒబామా.. హెల్త్‌కేర్, గే రైట్స్ లాంటి కీలక ఆదేశాలపై సంతకం చేశారు. అప్పుడు రిపబ్లికన్లు దాన్ని వ్యతిరేకించారు. సాధారణంగా యుద్ధ సమయాల్లో దేశంలో సంక్షోభాన్ని అడ్డుకునేందుకు ఇలాంటి ఆదేశాలు ఇస్తుంటారు. 1942లో అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. దాని వల్ల జపాన్ బంధీల కోసం డిటెన్షన్ సెంటర్లను

క్రియేట్ చేశారు. 1952లో హ్యారీ ట్రూమాన్ ఇచ్చిన ఆదేశంతో ఉక్కు పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. సమ్మెలను అడ్డుకునేందుకు అధ్యక్షుడు ట్రూమాన్ ఆ ఆదేశాలు ఇచ్చారు. ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ తన 12 ఏళ్ల పదవీకాలంలో సుమారు 3721 ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను జారీ చేశారు. బరాక్ ఒబామా 279, జార్జ్ డబ్ల్యూ బుష్ 291 ఆదేశాలపై సంతకం చేశారు. 1885-89చ 1893-97 మధ్య అధ్యక్షుడిగా చేసిన గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్ సగటున రోజుకు 28 ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ట్రంప్ తాత్కాలికంగా ఇమ్మిగ్రేషన్‌పై ఎగ్జిక్యూటి

సిద్ధిపేటలో రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన హరీశ్‌రావు

సిద్ధిపేట, ఏప్రిల్ 21: సిద్ధిపేట మల్టీ పర్పస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన తాత్కాలిక రైతు బజారును రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా పరిశీలించారు. మార్కెట్లో సామాజిక దూరం తప్పనిసరిగా పాటించాలని కూరగాయలు విక్రయిస్తున్న రైతులకు, వినియోగ దారులకు మంత్రి సూచించారు. కూరగాయల ధరలు ఎట్లా ఉన్నాయని, తాత్కాలిక మార్కెట్లో అనుకున్న విధంగా మీకు వెసులుబాటు ఉందా..? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సౌలత్ మంచిగుందని, ఇబ్బందులేమీ లేవని కూరగాయల రైతులు మంత్రికి చెప్పారు. సిద్ధిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి మంత్రి వీ వీ ఈ కిట్స్ అందజేశారు.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు అత్యవసర వైద్య సామగ్రి రవాణా చేయడానికి 3 లక్షలకు పైగా కిలోమీటర్లు ప్రయాణించిన లైఫ్ లైన్ ఉడాన్ విమానాలు.

హైదరాబాద్, ఏప్రిల్21: లైఫ్ లైన్ ఉడాన్ విమానాలు 3 లక్షలకు పైగా వాయు మార్గంలో ప్రయాణించి సుమారు 507.85 టన్నుల అత్యవసర వైద్య సామాగ్రి ని రవాణా చేశాయి. ఎయిర్ ఇండియా, అలయన్స్ ఎయిర్, ఐ.ఏ.ఎఫ్. తో పాటు ప్రయివేటు సంస్థలు లైఫ్ లైన్ ఉడాన్ కింద 301 విమానాలు నడిపాయి. వీటిలో ఎయిర్ ఇండియా మరియు అలయన్స్ ఎయిర్ సంస్థలకు చెందినవి 184 విమానాలు ఉన్నాయి. కోవిడ్-19 కి వ్యతిరేకంగా భారతదేశం జరుపుతున్న పోరుకు మద్దతుగా దేశంలోని మారుమూల ప్రాంతాలకు అత్యవసర వైద్య సామగ్రి తరలించడానికి ఎమ్.ఓ.సి.ఏ. ఈ "లైఫ్ లైన్ ఉడాన్" విమానాలను నడిపింది.

జమ్మూ డ కశ్మీర్, లడఖ్, దీవులు, ఈశాన్య ప్రాంతాలకు క్లిష్టమైన వైద్య సామాగ్రి తో పాటు రోగులను కూడా రవాణా చేయడానికి పవన్ హన్స్ లిమిటెడ్ తో సహా హెలికాప్టర్ సేవలను కూడా వినియోగించారు. 2020 ఏప్రిల్ 19వ తేదీ వరకు పవన్ హన్స్ సంస్థ 6,537 కిలోమీటర్లు ప్రయాణించి 1.90 టన్నుల సరుకు రవాణా చేసింది. కోవిడ్-19 కు సంబంధించిన కారకాలు, ఎంజైములు, వైద్య పరికరాలు, టెస్టింగ్ కిట్స్, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి.పి.ఈ.), మాస్కులు , గ్లోవ్ లు, హెచ్.ఎల్.ఎల్. మరియు ఐ.సి.ఎం.ఆర్. కు చెందిన ఇతర సామాగ్రి, రాష్ట్ర . కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు కోరుకున్న వస్తువులు, తపాలా ప్యాకెట్లు మొదలైనవి దేశీయ లైఫ్ లైన్ ఉడాన్ కార్గో కిందకి వస్తాయి.

ఈశాన్య ప్రాంతాలు, దీవులు, పర్వత ప్రాంతాలకు ప్రత్యేక దృష్టి పెట్టారు. జమ్మూడకశ్మీర్, లడఖ్, ఈశాన్య ప్రాంతాలు మరియు ఇతర ద్వీప ప్రాంతాల అవసరాల కోసం ప్రధానంగా ఎయిర్ ఇండియా మరియు ఐ.ఏ.ఎఫ్. కలిసి పనిచేస్తున్నాయి. తక్కువ బరువుతో ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించే మాస్కులు, గ్లోవ్ లు మరియు ఇతర వినియోగ వస్తువులు ఎక్కువగా ఉండడంతో వీటిని ప్రత్యేక అనుమతితో ప్రయాణీకులు కూర్చునే ప్రదేశంలోనూ, తగిన జాగ్రత్తలతో సీట్ల పైన ఉండే క్యాబిన్ల లోనూ అమర్చారు.

నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్.ఐ.సి.) మరియు ఎమ్.ఓ.సి.ఏ. వివిధ భాగస్వాముల మధ్య లైఫ్ లైన్ ఉడాన్ విమానాల సమన్వయము కోసం ఒక పోర్టల్ ను అభివృద్ధి చేసింది. లైఫ్ లైన్ ఉడాన్ విమానాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ప్రజలు ఈ పోర్టల్ నుండి పొందవచ్చు. https://esahaj.gov.in/lifeline_udan/public_info.

కోవిడ్ 19 కు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసి, దాని వ్యాప్తిపై పోరాటం, సమర్థంగా అరికట్టే చర్యలు వేగవంతం

హైదరాబాద్, ఏప్రిల్21: కేంద్ర ప్రభుత్వం 6 అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందాలను (ఐఎంసిటిలు) ఏర్పాటు చేసింది. వీటిలో రెండు పశ్చిమ బెంగాల్‌కు, రెండు మహారాష్ట్రకు, ఒకటి మధ్యప్రదేశ్ , మరొకటి రాజస్థాన్‌కు నియమించారు. ఈ బృందాలు అక్కడికక్కడే పరిస్థితిని అంచనా వేసి సమస్య పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వాలకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తుంది. అలాగే సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది. ఇండోర్ (ఎంపి), ముంబాయి, పూణె(మహారాష్ట్ర), జైపూర్ (రాజస్థాన్), పశ్చిమబెంగాల్ లోని కోల్‌కతా, హౌరా, మిడ్నపూర్ ఈస్ట్, ఉత్తర 24 పరగణాలు, డార్జిలింగ్, కాలింపాంతగ్, జాల్పాయ్‌గురి లలో పరిస్థితి ప్రత్యేకంగా సీరియస్‌గా ఉంది.

ఐఎంసిటిలు ప్రభుత్వ నిబందనల ప్రకారం లాక్‌డౌన్ చర్యల అమలు విషయంలో ఫిర్యాదులు, నిత్యావసర సరకుల పంపిణీ, సామాజిక దూరం పాటింపు, ఆరోగ్య మౌలిక సదుపాయాల సంసిద్ధత, వైద్యరంగంలోని వారి భద్రత, పేదలు, కార్మికులకోసం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలలో పరిస్థితులు వంటి వాటిపై దృష్టిపెడుతుంది.

హాట్‌స్పాట్ జిల్లాలలో లేదా హాట్‌స్పాట్ ప్రాంతాలుగా మారుతున్న వాటిలో లేదా పెద్ద ఎత్తున వైరస్ వ్యాపించిన ప్రాంతాలలో, వైరస్ వ్యాపించడానికి అవకాశం ఉన్న క్లస్టర్లలో లాక్‌డౌన్ నిబందనల ఉల్లంఘనలను ఏమాత్రం నియంత్రణ లేకుండా కొనసాగడానికి అనుమతిస్తే అది ఆయా జిల్లాల ప్రజలకు తీవ్ర ముప్పుగా పరిణమించడమే కాక దేశంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారికి తీవ్ర ఆరోగ్య ముప్పును తెచ్చిపెట్టగలదు. ప్రధాన హాట్‌స్పాట్ జిల్లాలలో ఇలాంటి ఉల్లంఘనలను విశ్లేషించిన తర్వాత ,పైన పేర్కొన్న ప్రాంతాలలో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని , అందువల్ల తమ నైపుణ్యాన్ని వినియోగించడం అవసరమన్న అభిప్రాయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చింది..2005 విపత్తు నిర్వహణ చట్టం లోని సెక్షన్ 35(1),35(2)(ఎ), 35 (2)(ఇ), 35(2)(ఐ) అధికారాలను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీలను ఏర్పాటు చేసింది. లాక్‌డౌన్ ఉత్తర్వులు, ఇతర మార్గదర్శకాలు, సవరించిన ఉమ్మడి మార్గదర్శకాలలో లాక్‌డౌన్ నిబంధనలను, ఇతర చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వం గుర్తు చేసింది. రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత యంత్రాంగాలు కేంద్రం పేర్కొన్న మార్గదర్శకాలకు మించి కఠిననిబంధనలు అమలు చేయవచ్చుకాని విపత్తు నిర్వహణ చట్టం 2005 కింద జారీ చేసిన మార్గదర్శకాలను నీరుగార్చరాదని సూచించింది.

కేంద్రప్రభుత్వం 31.03.2020న రిట్‌పిటిషన్ 9సివిల్)నెంబర్ 468 ఆఫ్ 2020 పై ఉత్తర్వులు జారీ చేస్తూ, సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వాలు, పబ్లిక్ అథారిటీలు, దేశ ప్రజలు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు, ఉత్తర్వులను ప్రజా రక్షణలో భాగంగా అక్షరాలా వాటి స్ఫూర్తితో పాటించాలని, పాటించగలరని విశ్వసిస్తున్నామని పేర్కొంది. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలను ఆదేశాలుగా పాటించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత్ర ప్రభుత్వాలకు తెలియజేయడం జరిగింది.

కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన పై ఐఎంసిటిలు విపత్తు నిర్వహణ చట్టం 2005 కింద జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం లాక్‌డౌన్ చర్యల అమలుతీరుపై దృష్టిపెడుతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే వారు నిత్యావసర సరకుల సరఫరా, ప్రజలు ఇళ్లనుంచి బయటకు వచ్చినపుడు సామాజిక దూరం పాటిస్తున్నారా లేదా, ఆరోగ్య మౌలిక సదుపాయాలు,ఆస్పత్రులలో సదుపాయాలు ,జిల్లాలొ నమూనా గణాంకాలు, ఆరోగ్య సిబ్బంది భద్రత, టెస్ట్ కిట్ ల లభ్యత, పిపిఇలు, మాస్కులు ,ఇతర భద్రతా పరికరాలు,పేదలు, కార్మికుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాలలో పరిస్థితులు వంటి వాటిపై కూడా దృష్టిపెడతారు.

ఐఎంసిటిలు తమ పర్యటనలను వీలైనంత త్వరలో ప్రారంభిస్తాయి.

పశుసంవర్ధక అధికారులకు రక్షణ పరికరాలు

-కరోనా నేపథ్యంలో సక్రమ విధులకు ఆటంకం లేకుండా చర్యలు

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులకు కరోనా వైరస్ నుంచి రక్షణకు ఆశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వివిధ రకాల రక్షణ పరికాలు పంపిణీ చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని పశువైద్య, పశుసంవర్ధక శాఖ డైరెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందికి 786 విలువ చేసే 10వేల మిల్లిలీటర్ల శానిటైజర్లు, డిస్‌ఇన్‌ఫెక్టంట్, మాస్కులు, మూడు జతల చొప్పున గ్లౌజ్‌లు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది నిరంతరం రైతులకు అత్యవసర సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వారు పనిచేస్తారు. వారికి కరోనా వైరస్ సోకుండా రక్షణ పరికరాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. నిత్యం పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు అలాగే గోశాలలకు పశుగ్రాసం కొరత రాకుండా చూడాలన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సనత్ నగర్ ప్రజలు స్పందిస్తున్న తీరు తనకు గర్వకారణమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్‌లోని నీలిమ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్, ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకులలో నిల్వలు తగ్గిపోయిన కారణంగా రక్తదానం చేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేగాక సీఎం సహాయ నిధికి తన నియోజకవర్గ పరిధిలో సుమారు రూ. 7.5కోట్లు అందించామన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 250 మంది దాతలు పాల్గొన్నారు. సంకేత్ సంస్థ ఆధ్వర్యంలో 70 మంది, తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో 30 మంది, తలసాని స్కైలాబ్ యాదవ్ ఆధ్వర్యంలో 25 మంది, అమీర్‌పేట కార్పొరేటర్ నామన శేషు కుమారి, స్థానిక నాయకులు సంతోష్, కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో 30 మంది రక్తదానం చేశారు. వీరే కాకుండా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సేకరించిన 250 యూనిట్ల రక్తాన్ని ఐపీఎం, రెడ్ క్రాస్ సంస్థల నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మీ, నామన శేషుకుమారి, అత్తిలి అరుణ, ఆకుల రూప, ఉప్పల తరుణి, సురేష్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, రాఘవయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

లాక్‌డౌన్ వేళ పాస్‌ల దుర్వినియోగం

ఇచ్చిన పాసులపై లోతుగా సమీక్ష
నేటినుంచి మరింత కఠినంగా ఆంక్షల అమలు
వాహనాలతో రోడ్డుపైకి వస్తే సీజ్ చేస్తాం
డిజిపి మహేందర్ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కొందరు లాక్‌డౌన్ పాసులు దుర్వినియోగం చేస్తున్నారని, లాక్‌డౌన్ ఉల్లంఘించిన వారి పాసులు రద్దు చేస్తామని డీజీపీ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరం లేకున్నా కొందరు పాస్‌లతో రోడ్లపైకి వస్తున్నారని, ఎమర్జెన్సీ పాస్‌లను రివ్యూ చేస్తామని తెలిపారు. వెళ్లాల్సిన రూట్, టైమింగ్స్‌తో కొత్త పాస్‌లు ఇస్తామని, ఉద్యోగులకు కలర్ కోడ్‌తో పాసులు జారీ చేస్తామని ప్రకటించారు. ఆహారం పంపిణీ చేసేవారు సోషల్ డిస్టెన్స్ పాటించేలా చూడాలని, షాపుల ముందు మార్కింగ్‌లు చేయకపోతే సీజ్ చేస్తామని మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను కఠినంగా అమలు చేస్తామని డీజీపీ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పోలీసు ఉన్నతాధికారులతో పకడ్బందీ లాక్‌డౌన్ అమలుపై చర్చించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం తీసుకున్న నిర్ణయాలను 21 నుంచి పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. రోడ్లపైకి అనవసరంగా వచ్చే వాహనదారుల నియంత్రణపై నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. అత్యవసర సరుకుల సరఫరాకు కొందరికి పాసులు ఇచ్చాం. అవసరం లేకున్నా ఆ వాహనదారులు పాసులతో రోడ్లపైకి వస్తున్నారు. పాసులు కలిగిన వ్యక్తి తిరగాల్సిన ప్రదేశాలను గుర్తించాం. వాహనదారులకు ఇచ్చిన పాసులపై సమీక్ష చేయాలని నిర్ణయించాం. ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారుల పాసులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పాసు కలిగిన వ్యక్తి ఏ సమయానికి ఏ మార్గంలో వెళ్లాలనే విషయం గుర్తిస్తామన్నారు. కొత్త పాసులు ఇచ్చే వరకు పాత పాసులు కొనసాగుతాయన్నారు. నిత్యవసరాల కొనుగోలుకు 3 కిలోమీటర్ల లోపు మాత్రమే వెళ్లాలి. వాహనదారులు రెసిడెన్స్ ప్రూఫ్‌తోనే బయటకు రావాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులకు పాసులు ఇస్తామన్నారు. కలర్ కోడ్ ప్రకారం సంస్థలు ఉద్యోగులకు పాసులు ఇవ్వాలని పోలీసులకు సూచించారు. లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 1.21 లక్షల వాహనాలు సీజ్ చేశామన్నారు. లాక్ డౌన్ పూర్తయ్యాక ఆ వాహనాలను కోర్టులో డిపాజిట్ చేస్తామన్నారు. కోర్టు ద్వారానే వాహనాలు తీసుకోవాలన్నారు. సాధారణ జబ్బుల చికిత్సకు సమీప ఆస్పత్రులకు వెళ్లాలి. తీవ్ర ఆరోగ్య సమస్య ఉండి దూరం వెళ్తే రిఫరెన్స్ పత్రాలు వెంట తీసుకురావాలి. ఆస్పత్రులకు వెళ్లే వారు కూడా రెసిడెన్స్ ప్రూఫ్ తీసుకురావాలని డీజీపీ సూచించారు. రేషన్ దుకాణాలు, బ్యాంకుల వద్ద భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. ఆహార పంపిణీ చేసేవారు భౌతిక దూరం పాటించే బాధ్యత తీసుకోవాలని. ఇళ్లల్లోనూ భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవడంపై చర్చించామన్నారు. ఇదిలావుంటే ప్రజలు అనవసరంగా బయటకురావొద్దని, లాక్‌డౌన్‌ను కఠినంగా అమ

వీడియో కాల్ ద్వారా కరోనా కన్సల్టేషన్

వైద్యులకు 'బ్రిటిష్ మెడికల్ జర్నల్' పిలుపు
ఆస్పత్రుల్లో రద్దీ నియంత్రణకు పరిష్కారం

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): వీడియో కాల్స్ ద్వారా ఆన్‌లైన్‌లో కరోనా కన్సల్టేషన్ పక్రియ దోహద పడుతుందని ప్రతిష్టాత్మక అంతర్జాతీయ బ్రిటిష్ మెడికల్ జర్నల్ (బీఎంజే) వెల్లడించింది. దీన్నే రిమోట్ కన్సల్టింగ్ అంటారు. కరోనా అనుమానితులు ఆస్పత్రులకు రాకుండానే, వారి లక్షణాలను ఆన్‌లైన్ ద్వారా అంచనా వేయొచ్చని, ఆయా లక్షణాలను బట్టి వారిని హోం క్వారంటైన్‌లో ఉంచొచ్చని తెలిపింది. వారి లక్షణాల తీవ్రతను బట్టి ఆస్పత్రికి రిఫర్ చేయొచ్చని పేర్కొంది. దీన్ని వైద్యులు ప్రోత్సహించాలని సూచించింది. వీడియో కాల్ (కొన్నిసార్లు టెలిఫోన్ ద్వారా) ద్వారా జరిగే ఈ కన్సల్టేషన్ పక్రియ ద్వారా చాలావరకు కరోనా అనుమానితులు ఆస్పత్రులకు రాకుండానే చూడొచ్చని తెలిపింది. ఈ వీడియో కాల్ కరోనా కన్సల్టేషన్‌పై అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండగా, కొన్ని దేశాల్లో అనేకమంది డాక్టర్లు దీన్ని అనుసరిస్తున్నారు. అనుమానిత లక్షణాలున్న వారిని అనవసరంగా ఆస్పత్రికి రప్పించడం, లక్షణాలుంటే ఇతరులకు సోకే ప్రమాదం ఉండటం వంటి కారణాల వల్ల వీడియో కన్సల్టేషన్ పక్రియకు ప్రాధాన్యం ఏర్పడింది. ఒకవేళ వారికి లక్షణాలున్నట్లు అంచనాకు వస్తే, సంబంధిత కరోనా ఆస్పత్రికి రిఫర్ చేయడానికి వీలుంటుంది. పైగా వైరస్ విస్తృతంగా, వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో వీడియో కన్సల్టేషన్ పక్రియ మరింత ఉపయుక్తంగా ఉంటుందని బీఎంజే అభిప్రాయపడింది. వీడియో కాల్ ద్వారా వివరాల సేకరణ.. వైరస్ వ్యాప్తి విపరీతంగా ఉంది. కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు కరోనా అనుమానితులను చూడటానికి కూడా ముందుకు రావట్లేదు. ఈ పరిస్థితుల్లో వీడియో కన్సల్టేషన్ పక్రియ ప్రయోజనకరంగా ఉంటుంది. టెలిఫోన్ ద్వారా కూడా సమాచారం సేకరించొచ్చు కానీ, రోగిని నేరుగా ఆన్‌లైన్‌లో చూస్తేనే అంచనా వేయొచ్చని బీఎంజే సూచించింది. కరోనా లక్షణాల్లో ప్రధానమైనది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. దగ్గు ఉంటుంది. అసాధారణ జ్వరం ఉంటుంది. అలసట, ఆకలి లేకపోవడం, నిరంతరం పొడి దగ్గు ఉంటుంది. ఆ తర్వాత తేలికపాటి విరేచనాలు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఛాతీ చాలా గట్టిగా అనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉండే వారిని వీడియో కాలింగ్ ద్వారా పరీక్షించే వీలుంటుంది. వీడియో కన్సల్టేషన్‌కు సంబంధించి కొన్ని మార్గదర్శకాలను బీఎంజే వెల్లడించింది. వీడియో కన్సల్టేషన్ ప్రతి అనారోగ్య సమస్యకు పరిష్కారం కాదు. అలాగే కరోనా నిర్ధారణ అయిన రోగి చికిత్స నిర్వహణకు దీన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించకూడదు. – కరోనా అనుమానిత సాధారణ లక్షణాలున్న వారిని ఆన్‌లైన్‌లో చెక్ చేయడానికి వీలుంది. అత్యంత తేలికపాటి లక్షణాలు ఉన్నవారికైతే టెలిఫోన్ ద్వారా కూడా కన్సల్టేషన్ చేయొచ్చు. – వీడియో కాలింగ్‌లో అప్పటికే రోగికి సంబంధించిన వివిధ వైద్య పరీక్షల పత్రాలను నేరుగా డౌన్‌లోడ్ చేసి డాక్టర్‌కు ఆన్‌లైన్‌లో పంపొచ్చు. – కరోనా లక్షణాలు ఉన్నవారిని వీడియో కాలింగ్ ద్వారా పరీక్షించొచ్చు. రోగులు వీడియో ద్వారా డాక్టర్‌కు చెప్పడానికి ఇష్టపడతారు. – రోగితో వీడియో కాలింగ్‌కు ముందే రోగి వైద్య రికార్డులను ముందు పెట్టుకోవాలి. అంటే మధుమేహం, మూత్రపిండాలు లేదా కాలేయ వ్యాధి, గర్భం, లేదా కీమోథెరపీ, స్టెరాయిడ్స్ లేదా ఇతర రోగ నిరోధక మందులు తీసుకోవడం వంటివి, ధూమపానం, గుండె జబ్బులు, ఉబ్బసం వంటి వ్యాధులుంటే వాటి వైద్య పరీక్షల వివరాలను ముందే తెప్పించుకోవాలి. రోగి అనారోగ్యంగా అనిపిస్తే, నేరుగా సంబంధిత క్లినికల్ ప్రశ్నలు వేయాలి. తద్వారా వారి నుంచి సమాచారం రాబట్టాలి. మరింత తీవ్రమైన కేసుల్లో సాధారణంగా శ్వాసకోశ సమస్యలు అధికంగా ఉంటాయి. రోగనిరోధక శక్తి లేని రోగులు విలక్షణంగా కనిపిస్తారు. కరోనా అనుమానిత రోగుల్లో ప్రధానంగా శ్వాసకోశ లక్షణాలను ఆన్‌లైన్‌లో అంచనా వేయడం కష్టమే. అయితే కొందరు వైద్యులు ఆన్‌లైన్‌లో కానీ, టెలిఫోన్‌లో గానీ రోగి మాట్లాడేటప్పుడు శ్వాస తీసుకోవడానికి ఎంత సమయం పడుతుందో అంచనా వేయగలరు. అయితే తీవ్రమైన సందర్భంలో ఒక్కోసారి తప్పుదారి పట్టే అవకాశముంది. అందువల్ల రోగుల శ్వాస క్రియ సమస్యను వారి మాటల్లోనే వివరించాలని డాక్టర్లు అడగాలి. మంచి వీడియో కనెక్షన్ ద్వారా శ్వాసకోశ రేటు కొలవడం సాధ్యమే అంటున్నారు. ఒకవేళ లక్షణాలు సాధారణమైనవి అయితే మందులను సూచించాలి. హోం క్వారంటైన్‌లో ఉండాలని చెప్పాలి. కుటుంబసభ్యుల నుంచి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలని చెప్పాలి. రిమోట్ కన్సల్టేషన్‌లో వ్యక్తిలో లక్షణాలు తీవ్రంగా ఉంటే వ్యక్తిగతంగా చూడాలి. అప్పుడు ఆస్పత్రికి రిఫర్ చేయాలని సూచించింది.

ఎపిలో విస్తరిస్తోన్న కరోనా మహమ్మారి

తాజాగా 35 పాజిటివ్ కేసులు నమోదు
కరోనా మృతుల సంఖ్య 22కు చేరిక

అమరావతి,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. రోజురోజుకూ కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మంగళవారం ఒక్కరోజే 35 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఏపీ ఆరోగ్య శాఖ హెల్త్ బులెటిన్‌లో పేర్కొంది. తాజాగా నమోదైన కేసులతో కలిపి మొత్తం కేసుల సంఖ్య 757కి చేరుకుంది. గత 24 గంటల్లో కరోనా ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు ఏపీలో కరోనాతో మొత్తం 22 మంది మృతి చెందినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే.. 639 మందికి చికిత్స కొనసాగుతుండగా.. 96 మంది డిశ్చార్జ్ అయ్యారు. తాజాగా నమోదైన 35 కేసుల్లో కర్నూలు-10, గుంటూరు-09, కడప-06, పశ్చిమ గోదావరి- 04 , కృష్ణా- 03 , అనంతపురం- 03 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కరోనా రక్కసి పంజాకు కృష్ణా జిల్లా విలవిలలాడుతోంది. రోజురోజుకీ పాజిటివ్ కేసులు పెరుగుతూ ఉండటంతో కరోనా వ్యాప్తి నియంత్రణకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంది. కరోనా వైరస్ మహమ్మారి కట్టడికి జిల్లాలో 25 మండలాలను రెడ్‌జోన్‌లుగా అధికారులు ప్రకటించారు. ఆయా మండలాల్లో పటిష్టంగా లాక్‌డౌన్ నిబంధనల్ని అమలు చేయనున్నారు. అలాగే గ్రీన్‌జోన్ పరిధిలోకి వచ్చే 37 మండలాల్లో లాక్‌డౌన్ సడలింపులు వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పాజిటివ్ కేసులు గుర్తించిన ప్రాంతం నుంచి 3 కిలోమీటర్ల పరిధితోపాటు అలాగే దానికి బఫర్‌జోన్‌ను కూడా కలుపుకొని మొత్తం 5 కిలోమీటర్ల పరిధిని రెడ్‌జోన్‌గా గుర్తించనున్నారు. గ్రామీణ ప్రాంతంలో 7 కిలోమీటర్ల పరిధిని రెడ్‌జోన్‌గా పరిగణిస్తారు. రెడ్‌జోన్లుగా గుర్తించిన మండలాలు, మున్సిపాలిటీలు మినహాయిస్తే మిగిలిన 37 మండలాలను గ్రీన్‌జోన్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ జోన్‌లో లాక్‌డౌన్ నిబంధనలు సడలించారు. అత్యధికంగా పాజిటివ్ కేసులు నమోదవుతున్న విజయవాడ నగర పాలక సంస్థను రెడ్‌జోన్‌గా ప్రకటించారు. నగరపాలక సంస్థ పరిధిలోకి వచ్చే విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు, ఉత్తర, రూరల్ మండలాలు రెడ్‌జోన్‌లోకి వచ్చేశాయి. విజయవాడ పశ?చిమ ప్రాంతంలో అధికంగా 20 కేసులు నమోదయ్యాయి. విజయవాడ సెంట్రల్ మండలంలో 18 కేసులు, విజయవాడ తూర్పు మండలంలో 17, విజయవాడ ఉత్తర మండలంలో మరో 8 కేసులు పాజిటివ్‌గా నిర్ధారించారు. మొత్తం మీద 63 కేసులు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోనే ఉన్నాయి.

విజయవాడ కార్పొరేషన్, మచిలీపట్నం కార్పొరేషన్, నూజివీడు, జగ్గయ్యపేట, నందిగామ, ఉయ్యూరు, పెడన, కొండపల్లి, తిరువూరు, గుడివాడలను రెడ్‌జోన్లుగా గుర్తించారు. వీటిలో కొన్ని మున్సిపాలిటీల్లో కేసులు నమోదు కానప్పటికీ ముందస్తు చర్యల్లో భాగంగా రెడ్‌జోన్‌లుగా అధికారులు గుర్తించారు. గ్రీన్‌జోన్ పరిధిలో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, క్లీనిక్‌లన్నీ యథావిధిగా పనిచేస్తాయి.

మెడికల్ ల్యాబ్‌లు, మెడికల్ షాపులు, వెటర్నరీ ఆసుపత్రులు, వాటికి సంబంధించిన మెడికల్ షాపులు తెరిచే ఉంటాయి. అలాగే ఆయా రంగాలకు సంబంధించిన పరిశ్రమలు కూడా తమ ఉద్యోగులతో పనిచేయించుకోవచ్చు. వ్యవసాయ పనులు కూడా నిరభ్యంతరంగా చేసుకోవచ్చు. పంటకోతలు, నూర్పిళ్లు తదితర పనులన్నీ చేసుకోవచ్చు. చేపలు, రొయ్యలు, కోళ్ల పెంపకం, పాలు తదితర వాటికి అవసరమయ్యే కేంద్రాలన్నీ గ్రీన్‌జోన్ ఏరియాల్లో తెరిచే ఉంటాయి. వాటికి దాణా, మందుల షాపులు కూడా పనిచేస్తాయి. ఉపాధి హామీ పనులు కూడా ఈ జోన్ పరిధిలో జరుగుతాయి. ఇందులో నీటిపారుదల, నీటి సంరక్షణ పనులు చేపడతారు. పెట్రోలియం, గ్యాస్ సంబంధిత విక్రయ దుకాణాలు పనిచేస్తాయి. పోస్టాఫీసులు, ఎయిర్‌పోర్ట్, రైల్వే గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్‌లు ఉత్పత్తుల ఎగుమతుల, దిగుమతులకు అందుబాటులో ఉంటాయి. గ్రామ, మండల కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు లభించే కిరాణాషాపులు, మిల్?కబాత్‌లు, మాంసాహార దుకాణాలు తెరిచే ఉంటాయి. రోడ్లు, బిల్డింగులు తదితర నిర్మాణ పనులు చేపట్టవచ్చు. లాక్‌డౌన్ పటిష్టంగా అమలు చేసేందుకు రెడ్, గ్రీన్‌జోన్ల వారీగా సబ్‌కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఇన్సిడెంట్ కమాండర్స్‌గా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ నియమించారు. గ్రీన్ జోన్ పరిధిలో ఉన్న మండలాలు, మున్సిపాలిటీల్లో లాక్‌డౌన్ సడలింపు అధికారులు వారికే ఉంటాయి.

జర్నలిస్టులందరికీ టెస్టులు, అలర్జైన ఇతర స్టేట్స్

న్యూఢిల్లీ/ బెంగళూర్, ఏప్రిల్ 21: మహారాష్ట్ర, తమిళనాడులో టీవీ జర్నలిస్టులకు కరోనా పాజిటివ్ రావడంతో మిగతా రాష్ట్రాలు కూడా అలర్టయ్యాయి. జర్నలిస్టులకు టెస్టులు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ముంబైలో 171 మంది జర్నలిస్టులకు టెస్టులు నిర్వహించగా.. వారిలో దాదాపు 53 మందికి పాజిటివ్ వచ్చింది. అంతే కాకుండా తమిళనాడులో కూడా టీవీ జర్నలిస్టులు కూడా కరోనా బారినపడ్డారు. అసలు విషయం ఏంటంటే పాజిటివ్ వచ్చిన వారిలో ఎలాంటి లక్షణాలు లేనివారు కావడం మరింత కలవరపెడుతోంది. దీంతో ఒక్కసారిగా మీడియాలోకం ఉలిక్కిపడింది. కరోనా నేపథ్యంలో ఇపుడు దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రాణాలను ఫణంగా పెట్టి .. రోడ్లపై విధులు నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా వారందరికీ పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో పని చేస్తున్న జర్నలిస్టులకు సామూహికంగా కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అటు కర్ణాటకలోనూ జర్నలిస్టులకు టెస్టులు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో హమాలీ ఛార్జీల వసూళ్లు

–ఛార్జీల వసూళ్లపై అన్నదాతల ఆందోళన

నిజామాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ గ్రామానికి ఆ గ్రామంలోనే కొనుగోల్లు చేస్తున్నా అకాల వర్షం వారిని భయపడెతోంది. దీనికితోడు వర్షానికి తడిసిన ధాన్యమని.. తేమ శాతం ఎక్కువగా ఉందని కొనుగోలు చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారు.

అయితే కార్పెట్లు సరఫరా చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 40 కిలోల ధాన్యం బస్తాకు రూ. 12.50 రూపాయల హమాలీ చార్జిలను ప్రభుత్వం వసూలు చేస్తోంది. కష్టకాలంలో హమాలీ చార్జి ప్రభుత్వమే భరించాలని రైతులు వినతి చేస్తున్నారు. ఇటీవలనిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో పలు గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసింది. కామారెడ్డి జిల్లా గాంధారిలో అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. లింగంపేట మండలంలోని మోతె, నల్లమడుగు, శెట్పల్లిసంగారెడ్డి, శెట్పల్లి, కోమట్‌పల్లి, పోతాయిపల్లి, పోల్కంపేట, మెంగారం తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. మెంగారం గ్రామంలో తేలికపాటి వడగండ్లు పడ్డాయి. వరిపంట నేలవాలింది. ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లుపడ్డారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ఇందల్వాయి, నల్లవెల్లి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం నీటిపాలైంది.

నగరంలో లాక్‌డౌన్ కఠినంగా అమలు చేస్తున్న క్రమంలో మంగళవారం వాహనదారులను చెక్ చేస్తున్న పోలీసులు

ఉత్తరప్రదేశ్‌లో దారుణం

కరోనాకు డాక్టర్ మృతి

లక్నో,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కరోనా పోరాటంలో ముందుండి పోరాడుతున్న వైద్యులను కూడా మహమ్మారి బలి తీసుకుంటోంది. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని మొరదాబాద్‌లో ఓ వైద్యుడు కరోనా కాటుకు బలైయ్యారు. కోవిడ్-19 సోకిన వైద్యుడొకరు.. తీర్థంకర్ మహవీర్ యూనివర్సిటీ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి ప్రాణాలు కోల్పోయినట్టు మొరదాబాద్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ఎంసీ గార్గ్ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కరోనా వైరస్ కారణంగా వైద్యుడు మృతి చెందడం ఇదే మొదటిసారి. మొరదాబాద్ నుంచి తబ్లిగీ జమాత్ సమ్మేళనానికి హాజరైన వారిని గుర్తించడానికి నిర్వహించిన సర్వేలో ఈ డాక్టర్ కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 10న ఆయనకు కోవిడ్ సోకినట్టు గుర్తించారు. పరిస్థితి విషమంగా మారడంతో తర్వాతి రోజు ఆయనను ఐసీయూకు తరలించారు. గత ఐదు రోజులుగా ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, చికిత్స కూడా ఆయన స్పందించలేదని వైద్యులు తెలిపారు. కాగా, కేంద్ర వైద్యారోగ్య శాఖ లెక్కల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటివరకు 1176 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 18 మంది మృత్యువాత పడ్డారు. కోవిడ్-19 సోకినప్పటికీ 129 మంది కోలుకుని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. ఇక దేశంలో కరోనా పాజిటివ్ కేసులు 17,656 కాగా, మృతుల సంఖ్య 559గా తేలింది. 2,842 మంది కరోనా నుంచి బయటపడ్డారని కేంద్ర వైద్యారోగ్య తాజాగా వెల్లడించింది.

గాలికెగిరిన సామాజిక దూరం

చేపల కోసం ఎగబడ్డ జనం

వనపర్తి,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాపించకుండా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంటే కొందరు మాత్రం కనీస జాగ్రత్తలు కూడా పాటించని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని నెల్లికుదుర్ మండల కేంద్రంలో మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి పెద్ద చెరువులో చేపల పట్టారు. ఈ విషయం తెలిసిన గ్రామ ప్రజలు తండోపతండాలుగా చెరువు వద్దకు తరలివచ్చారు. అయితే చేపల కోసం వచ్చిన ప్రజలు సోషల్ డిస్టెన్స్ పాటించకుండా, మాస్కులు ధరించకుండా గుంపులు గుంపులుగా బారులు తీరారు. కరోనా వస్తుందని భయం లేకుండా ప్రజలు స్వీయ నియంత్రణ పాటించకపోవడం... పోలీస్ అధికార యంత్రాంగం అందుబాటులో ఉన్నా పట్టించుకోకపోవడం కూడా కారణంగా చెప్పవచ్చు.

పోలీసులకి శానిటైజర్స్, మాస్కులు పంపిణీ చేసిన శ్రీకాంత్

హైదరాబాద్,ఏప్రిల్21:లాక్‌డౌన్‌ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసులు నిద్రాహారాలు మాని తమ వృత్తిని నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ప్రాణులకి తెగించి మరీ మనల్ని కాపాడుతున్న పోలీసులని రక్షించుకునే భాగంలో కొందరు వారికి మాస్క్‌లు, శానిటైజర్స్ అందిస్తున్నారు. తాజాగా హీరో శ్రీకాంత్ బంజారా హిల్స్ పోలీసులకి మాస్క్‌లు, శానిటైజర్స్ అందించారు.కరోనా లాక్‌డౌన్ కారణంగా హీరో శ్రీకాంత్ అతని బృందం కొద్ది రోజులుగా పోలీసులకి మరియు సాధారణ ప్రజలకి ఉచిత భోజనం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజు పోలీసులకి మాస్క్‌లతో పాటు శానిటైజర్స్‌ని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలని కొనియాడారు శ్రీకాంత్.

బ్యాంకుల వద్ద ప్రజలను కలుసుకుని సామాజిక దూరం జాగ్రత్తలు చెబుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

జమయిన డబ్బు ఖాతాల్లోనే ఉంటుంది

గుంపులుగా బ్యాంకులకు రావద్దు
ఖాతాదారులకు మంత్రి పువ్వాడ హితవు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్21 (ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నేపథ్యంలో ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ కాలంలో పేదలకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా వారి బ్యాంక్ ఖాతాల్లో రూ.1500 నగదును జమ చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఇవి ఎవరి ఖాతాలో ఉన్నవి అలాగే ఉంటాయన్నారు. వీటిని ఎవరు కూడా తీసుకునే వీలు లేదన్నారు. నగదు తీసుకునేందుకు ప్రజలు ఎప్పుడైనా అవకాపం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం జూలురుపాడు మండల కేంద్రంలో పేదలు నగదు తీసుకునేందుకు వచ్చిన వారితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య , ఎమ్మెల్యే రాములు నాయక్‌తో కలిసి సందర్శించారు. బ్యాంక్ ఖాతాల్లో నగదు పడిందా అని ఖాతాదారులతో మాట్లాడారు. నగదు పంపిణీలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకుల వద్ద టెంట్, కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకుల వద్ద రద్దీ లేకుండా కచ్చితంగా సామాజిక దూరం పాటించాలని కోరారు. మెసేజులు వచ్చిన వెంటనే బ్యాంకులకు వెళ్లవద్దని అవసరం మేరకే వెళ్లి నగదు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నగదు తీసుకునేందుకు సమయం అంటూ ఏదీ లేదన్నారు. ఎవరి వీలును బట్టి వారు తీసుకోవచ్చన్నారు. అంతేగానీ గుంపులుగా రావద్దన్నారు.

కరోనా విజృంభిస్తున్నా ..నిబ్బరంగా ఉన్న సిక్కిం

కట్టుదిట్టమైన చర్యలతో కరోనా రాకుండా కట్టడి

గ్యాంగ్‌టక్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా కేసులు 18 వేలు దాటి,కనీసం 590 మరణాలు సంభవించినా ఈశాన్యంలోని సిక్కిం రాష్ట్రం మాత్రం నిబ్బరంగా ఉంది. అక్కడఒక్కటంటే ఒక్కటి కూడా కరోనా కేసు వెలుగు చూడలేదు. నిరంతర జాగరూకతో ఆ రాష్ట్రం ఈ విజయాన్ని సాధించగలిగింది. కరోనా ఘంటికలు మోగగానే అక్కడ జాగ్రత్త చర్యలను కఠినతరం చేశారు. ప్రధానంగా టూరిస్టుల రాకపై నిషేధం విధించారు. అలాగే లాక్‌డౌన్ విధించక ముందే అలాంటి నిబంధనలు అమలు చేశారు. జనవరిలో కేరళలో తొలికేసు నమోదైనప్పుడే సిక్కిం అప్రమత్తమైంది. అంచెలంచెలుగా చర్యలు చేపట్టి ఎట్టకేలకు కరోనా అడుగు పెట్టకుండా కట్టడి చేయగలిగిందని సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమంగ్ చెప్పారు. జనవరి 30న కేరళలో తొలి కరోనా కేసు నమోదైంది. ఫిబ్రవరి అంతటా మేం చురుకుగా స్క్రీనింగ్ జరిపాం. మార్చి 5న విదేశీ పరాయటకుల రాకపై నిషేధం విధించాం. స్వదేశీ టూరిస్టులపై మార్చి 17 నుంచి నిషేధం పెట్టాం. రాష్ట్ర సరిహద్దుల్ని మూసేశాం. ఈ వ్యూహం బాగా పనిచేసిందని ఆయన వివరించారు. సిక్కిం ఈ సరికే 6 లక్షలకు పైగా జనానికి స్క్రీనింగ్ జరిపింది. పరీక్షలకు పంపిన 80 శాంపిల్స్ నెగెటివ్ వచ్చాయి. దగ్గరలోని ల్యాబ్ బెంగాల్‌లోని జల్పాయ్‌గుడిలో ఉంది. దాంతో సిక్కిం ర్యాపిడ్ విధానానికి మారిపోయిందని సీఎం చెప్పారు. 'మా నమూనా విజయానికి మా అగ్రగామి కార్యకర్తలు, మా సమాజం కారణం. లాక్ డౌన్ పాటించడంలో సిక్కిమీయులు చూపిన క్రమశిక్షణ ప్రశంసనీయమైంది. మా ప్రయత్నాలు ఫలించి ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. లాక్ డౌన్ ఎత్తివేసిన తర్వత చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి మేం ప్రణాళికలు వేసుకుంటున్నాం' అని ప్రేమ్‌సింగ్ అన్నారు. అయితే సిక్కింలో కరోనా వ్యాపించక పోవడానికి భౌగోళిక స్వరూపం కూడా ఒక కారణమని కూడా వినిపిస్తున్నది. ఏదేమైనప్పటికీ టూరిజం నుంచి అత్యధిక ఆదాయం పొందే రాష్ట్రం ఆ ఆదాయాన్ని వదులుకుని ప్రజలను కాపాడుకున్నది అన్నది వాస్తవం. ఆదాయం కన్నా ప్రజల ప్రాణాలు ముఖ్యం.. ఉపాధి సమస్య తర్వాత చూసుకోవచ్చు అని సిక్కిం సీఎం చెప్పారు. ప్రజలు కూడా సహకరించడంతో ఈ పని సులువయ్యింది.

ఈ యేడు హలీం తయారీ చేయడం లేదు

–ప్రకటించిన పిస్తాహౌజ్, షాగ్ హౌజ్

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): హీలం ప్రియులకు ఈయేడు చేదువార్త తప్పేలా లేదు. వారికి హలీం రుచికూడా దక్కకపోవచ్చు. రంజాన్ మాసం వస్తుందంటేనే హలీం ప్రియులు సంబరపడిపోతుంటారు. ప్రస్తుతం కరోనా కారణంగా దేశం మొత్తం లాక్‌డౌన్‌లో ఉంది. శుక్రవారం నుంచి రంజాన్ మాసం మొదలు కానుంది. కాగా కరోనా కారణంగా ముస్లిం సోదరులు ప్రార్థనలను సైతం ఎవరింట్లో వారు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి హలీం ఉంటుందా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నేడు పిస్తా హౌస్, షాగౌస్ ప్రకటన విడుదల చేశాయి. ఈ రంజాన్‌కు హలీం తయారు చేయడం లేదని పిస్తా హౌస్, షాగౌస్ ప్రకటించాయి.

చైనా ఎప్పటికీ నమ్మదగిన దేశంకాదు

టిబెట్, హాంగ్‌కాంగ్‌ల ఆక్రమణలు గుర్తించాలి
భారత్‌పై దాడులను మరువరాదు
గట్టిగా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): చైనా ఎప్పుడూ భారతదేవానికి మిత్ర దేశం కాదు. చైనా తన దురాక్రమణ లక్ష్యాలను మరచిపోలేదని ఇటీవలి అనేక ఘటనలు చూస్తే తెలుస్తోంది. భారత్ ఆర్థికంగా ఎదగకుండా ఉండడానికి పరోక్షంగా పాక్‌ను ప్రోత్సహిస్తూ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇటీవల ఐక్యరాజ్య సమితిలో పాక్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు మద్దతుగా ఎంతగా తాపత్రయపడిందీ తెలిసిందే. మసూద్‌ను ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించినా..చైనా మాత్రం అంగీకరించలేదు. ఈ విధంగా మనకు వ్యతిరేకంగా ఉగ్రవాదులను ఎగదోస్తున్న ఘనత చైనాదని ప్రపంచం కూడా గుర్తించింది. ఇప్పుడు కరోనా నేపథ్యంలో భారత్ తట్టుకుని నిలబడడాన్ఇన జీర్ణించుకోవడం లేదు. ఈ ఘటన నేపథ్యంలో చైనాతో వ్యాపార సంబంధాలపై మనం ఆధారపడి జీవించరాదు. ప్రతిదానికి చైనా నుంచి దిగుమతులు చేసుకోరాదు. అయితే మొన్నటికి మొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో పెట్టుబడులను పెంచుకోవడంతో మోడీ ప్రభుత్వం తోణం స్పందించి, చైనాకు కళ్లెం వేసింది. ఎఫ్‌డిఐలపై కఠిన నిబంధనలను ఆమోదించింది. ఇకపోతే గతంలోకి వెళితే చైనాకు విస్తరణ కాంక్ష ఎక్కువే. టిబెట్టును ఆక్రమించుకుంది. హాంగ్‌కాంగ్‌ను హస్తగతం చేసుకుంది. భారత్‌పై దాడి చేసి అరునాచల్‌ను సగం ఆక్రమించుకుంది. స్వాతంత్ర్యంతో పాటే దేశ విభజన, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో ఉన్న సమయంలో చైనా భారత్‌ను దొంగదెబ్బ తీసింది. దాడికి తెగించి అరుణాచల్‌లో సగం ఆక్రమించు కుంది. ఇంకా అరుణాచల్ తమదేనని వాదిస్తోంది. చైనాకు పొరుగుదేశాలను ఆక్రమించు కోవడం అన్న దుర్బుద్ధి నరనరాన ఉంది. ఇప్పటికే భారత్ వేలకిలోమీటర్ల మేర భూభాగాన్ని కోల్పోయింది. ఆనాటి ప్రధాని నెహ్రూ వైఫల్యమే దీనికి కారణం. నెహ్రూ అనుసరించిన ఉదారవిధానాలు ఇవాళ భారత్‌కు శాపంగా మారాయి. ఇకపోతే ఇప్పటికీ సమస్యలు అలానే ఉన్నాయి. సరిహద్దులను నిర్ణయించకుండా దూసుకుని వస్తూ భార